

నవతెలంగాణ
జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం
వరంగల్ । శుక్రవారం 15 । సెప్టెంబర్ । 2023
ప్రత్యేక అనుబంధం
మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినం



అనేక ప్రాజెక్టుల రూపశిల్పి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భరతమాత ముద్దు బిడ్డ, అనేక ప్రాజెక్టుల రూపశిల్పి సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డేను ఏటా జరుపుకుంటారు. భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి ఇంజనీర్స్‌ను ఈ సందర్భంగా సత్కరించుకుంటారు. ఇంజనీరింగ్, విద్యా రంగంలో మోక్షగుండం సహకారం గణనీయమైనది. ఆధునిక భారతదేశంలో ఆనకట్టలు, రిజర్వాయర్లు, హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్టల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఇంజినీర్‌గా ఆయన కీర్తి గడించారు. 1968 లో, భారత ప్రభుత్వం సర్ ఎం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా ప్రకటించింది. అప్పటి నుండి, ఆధునిక, అభివృద్ధి చెందుతున్న భారతదేశాన్ని నిర్మించడంలో కృషి చేసిన, ఇప్పటికీ కృషి చేస్తున్న ఇంజనీర్లందరినీ సత్కరించడానికి వారిని గుర్తించేందుకు ఈ రోజును ఇంజినీర్స్ డేగా జరుపుకుంటున్నారు. 1903 లో, సర్ ఎమ్ విశ్వేశ్వరయ్య ఆటోమేటిక్ బారియర్ వాటర్ ఫ్లడ్‌గేట్‌ను డిజైన్ చేసి పేటెంట్ పొందారు. దీన్ని బ్లాక్ సిస్టమ్ అని కూడా పిలుస్తారు. ఇది నీటి ఓవర్ ఫ్లో సంభవించినప్పుడు మూసివేసే ఆటోమేటెడ్ తలుపులు కలిగి ఉంటుంది. ఇది మొదట పూణేలోని ఖడక్వాస్లా జలాశయంలో స్థాపించడం జరిగింది. 1861 లో కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ సమీపంలోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన సర్ ఎమ్ విశ్వేశ్వరయ్య.. మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చదివారు కాలేజ్ ఆఫ్ సైన్స్, పూణేలో సివిల్ ఇంజనీరింగ్ చేశారు. 1917 లో అతను బెంగుళూరు యూనివర్సిటీ విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అని పిలువబడే ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించాడు.

1908లో హైదరాబాదు మహానగరం వరదల బారిన పడింది. దీంతో 1920లో మూసీ నదిపై ఒక నగరానికి పది మైళ్ళ ఎగువన ఉస్మాన్ సాగర్ ఆనకట్టను కట్టించారు. 1927లో మూసీ ఉపనదైన ఈసీ నదిపై హిమాయత్ సాగర్ అనే మరో జలాశయము నిర్మించారు. ఈ రెండు జలాశయాలు మూసీ నదికి వరదలు రాకుండా నివారించడంతో పాటు హైదరాబాదు నగరానికి ప్రధాన మంచినీటి వనరులుగా ఉపయోగపడుతున్నాయి. ఆయన సేవలను గుర్తించి 1955లో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పౌరపురస్కారం భారతరత్నతో గౌరవించింది. బ్రిటిష్ నైట్‌హుడ్ కూడా లభించింది. అతను 1912 నుండి 1918 వరకు మైసూర్ దివాన్‌గా పనిచేశాడు.






































అర్హులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మట్టెవాడ



అర్హులైన వారు ఈనెల 19వ తేదీ లోపు ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలని ఖిలావరంగల్ తహశీల్దార్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఓటు ఆవశ్యకత, కొత్త ఓటర్ గా నమోదు పై వరంగల్ లోని శివనగర్ కమ్యూనిటీ హాల్ లో తెలుగుతల్లి పట్టణ సమాఖ్య పరిధిలోని మహిళా సంఘాల సభ్యులకు, ఓటీమెంబెర్స్‌కు , ఆర్పీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వరంగల్ స్టేషన్‌రోడ్ నుండి శివనగర్ కమ్యూనిటీ హాల్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటు నమోదు ఆవశ్యకతపై చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితాలో తమ పేర్లను సరి చూసుకోవాలని సమాఖ్యలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రా జేష్ కుమార్, టీఎంసీ రమేష్, సిఓ సుజాత, భాగ్యలక్ష్మి సూర్యాకళ,లత, స్వర్ణలత, కవిత, ఉమా, పార్వతి, సమీనా, మాధవి , సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఛాంబర్ వజ్రోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 30న జరుగు వజ్రోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి మరియు అక్టోబర్ 1న జరుగు ముగింపు కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర, రాష్ట్రమంత్రులను చాంబర్‌ఆఫ్‌కామర్స్ ప్రతినిధులు ఆహ్వానించారు. ఛాంబర్‌ఆఫ్ కామర్స్ అండ్‌ఇండస్ట్రీ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చాంబర్ ప్రతినిధులు గురువారం హైదరాబాదులో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర పీఆర్, ఆర్‌డీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఇతర రాష్ట్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఛాంబర్ ఆహ్వానం పై స్పందించిన మంత్రులు ప్లాటినం జూబ్లీ వేడుకలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోచాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కటకం పెంటయ్య, ఆర్తి సెక్షన్ అధ్యక్షుడు లింగారెడ్డి పాల్గొన్నారు.

రంగనాథ్ కాలనీ అభివద్ధికి కృషి

నవతెలంగాణ-కాశిబుగ్గ



నూతనంగా ఏర్పడిన రంగనాథ్‌కాలనీ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని 22,12వ డివిజన్ల కార్పొరేటర్లు బస్వరాజ్ కుమార్, కావటి కవిత హామీ ఇచ్చారు. దేశాయిపేట ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ రోడ్డులో నూతనంగా ఏర్పడిన రంగనాథ్‌కాలనీ శిలాఫలకాన్ని గురువారం కార్పొరేటర్లు బస్వరాజ్‌కుమార్, కావటి కవితలు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రంగనాథ్ కాలనీకి అవసరమైన సిసి రోడ్లు, డ్రైనేజ్,ఇతర అభివద్ధి పనులకు కావలసిన నిధులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దృష్టికి తీసుకెళ్లి నిధులు కేటాయించేలా చూస్తామన్నారు. కార్యక్రమంలో రంగనాథ్ కాలనీ అధ్యక్షుడు ఎస్.నటరాజ్, ఉపాధ్యక్షుడు ఎండి తాజుద్దీన్, కార్యదర్శి ఎండి ఆసిఫ్ కోశాధికారులు శ్రీనివాస్ యాదవ్, సదానందం సభ్యులు ఫక్రుద్దీన్, ఇజర్ అహ్మద్, ఎండి ఖాజా, ఖాజాపాషా, దయాకర్, ఇంద్రనీల్, రాజయ్య గౌడ్, ఆసిమ్ షరీఫ్, ఇమ్రాన్, మాలిక్‌జహ,నరేష్, మాక్ సూద్, మొహీనుద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అవార్డు గెలుచుకున్న రాంపూర్ జీపీ

నవతెలంగాణ-నల్లబెల్లి



స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయి అవార్డు గెలుచుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023లో భాగంగా రాష్ట్రస్థాయి అవార్డుల ప్రధాన మహోత్సవం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పీఆర్,ఆర్‌డీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపల్‌సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా రాంపూర్ సర్పంచ్ చింతపట్ల సురేష్, పంచాయితీ కార్యదర్శి రంజిత్, డీఆర్‌డీవో సంపత్ రావులు అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంఎవో కూచన ప్రకాష్, ఎస్‌బీఎం కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన గ్రామపంచాయతీ పాలకవర్గానికి, సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు, మండల అధికారులకు, మహిళా సంఘాలు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరికి సర్పంచ్ సురేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

కుంపటి పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న మండవరాజు మల్లేశం రచించిన 'కుంపటి' అనే పుస్తకాన్ని కోర్స్ కో-ఆర్డినేటర్ నర్సంపేట ఎంఈఓ కోర్ర సారయ్య అధ్యక్షతన రీసార్సు పర్సన్స్ వీరోబా, శ్రీనివాసచార్యులు, గుండు రవి, ప్రభ ల ఆధ్వర్యంలోగురువారం ఉన్నత భాష అభివద్ధి పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం మల్లేశంకు తోటి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మోడల్ స్కూల్ పిజిటి, పిజిటి లు తదితరులు పాల్గొన్నారు.

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

17వరకు వారోత్సవాలను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య



నవతెలంగాణ-నర్సంపేట

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఈ నెల 10 నుండి 17వరకు నిర్వహించనున్న వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల జయప్రదంకై పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సభలో ముఖ్యఅతిథిగా నాగయ్య మాట్లాడారు. 1945నుంచి1951 వరకు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కొనసాగింది. ఆ క్రమంలో నెహ్రూసైన్యం, నైజం ప్రభుత్వ పోలీసులు గుండాల దౌర్జన్యాలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, ప్రజలు నాలుగు వేలాదిమంది మరణించారన్నారు. ఈపోరాటం ద్వారా తెలంగాణలో 10లక్షల ఎకరాల భూములను సాధించుకొని భూమి లేని పేదలందరికీ పంచిపెట్టారన్నారు నాలుగు వేల మూడు గ్రామాల్లో ఈ పోరాటం కొనసాగిందని, భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం వీర తెలంగాణ రైతన్న సాయుధపోరాటం మహారాష్ట్రలోని కొంత ప్రాంతం కర్ణాటకలోని కొంత ప్రాంతం మిగతా తెలంగాణ ప్రాంతంలో సాగిందన్నారు. ఈ పోరాటం స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా గుర్తించి అనేక దేశాలలో పోరాటాలు కొనసాగాయని గుర్తు చేశారు. ఈ పోరాటానికి నిజమైనవారసులు కమ్యూనిస్టు పార్టీలు మాత్రమేననీ, కొన్ని పార్టీలు మేమే వారసులమని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటంలో నిరుపేదలను ఏకం చేసిందన్నారు.

పోరాటంలో అనేక మంది వీరులు అసువులు బాసారని అన్నారు. తొలిఅమరుడు దొడ్డి కొమరయ్య ఆ తర్వాత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ఆంధ్ర మహాసభ ద్వారా ఈ పోరాటాలు కొనసాగాయన్నారు. ఆ పోరాట స్ఫూర్తిని తీసుకొని నేడు దేశవ్యాప్తంగా ప్రజలు, రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పోరాటాలు చేపట్టి పెట్టుబడుదారి విధానాలను ఎండగట్టాలన్నారు. హక్కుల కోసం మరోసారి దేశవ్యాప్తంగా పోరాటాలునిర్వహించాలని పిలుపునిచ్చారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ బ్రిటీషర్లు, నిజాం, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం చేశారని, దానిఫలి తంగానే హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైం దన్నారు. కులమతాలకతీతంగా భూమి కోసం విముక్తి కోసం సాగిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించి చరిత్రని వక్రీకరించేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని విమర్శించారు. బీజేపీ దాని అనుబంధ సంఘాలు, ఆ పార్టీ ప్రజాప్రతినిధులు ప్రజలమధ్య విద్వేషాలను రెచ్చగొట్టి, విభజన రాజకీయాలు చేస్తున్నారన్నారు, ఇటీవల ఢిల్లీలో జీ 20 అంతర్జాతీయ సదస్సులో 'విద్వేషాలు వద్దు' అనే తీర్మానాన్ని ప్రధాని మోడీ ప్రవేశపెట్టి, అమోదించుకున్నారని ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య,ముంజల సాయిలు, అనంతగిరి రవి,గడ్డమీది బాలకృష్ణ, కందికొండరాజు, కుదురుపాక రాములు, మద్దిఅశోక్, ఎండీ.ఫరిదా, వజ్జంతి విజయ, జగన్నాథం కార్తీక్, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, తాళ్లపల్లి ప్రవళిక, గణిపాక ఇంద్ర, బి.లక్ష్మి, కలకోటి అనిలు, గణిపాక విలియం కేరి, తదితరులు పాల్గొన్నారు.

పండుగలను మతసామరస్యంతో జరుపుకుందాం

వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మతాలకు అతీతంగా మన పండుగలను మత సామరస్యంగా నిర్వహించుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రానున్న వినాయక చవితి, మిలాద్-ఉన్-నబి పండుగలను పురస్కరించుకుని సెంట్రల్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో శాంతి పరిరక్షణ కమిటీ సమావేశాన్ని బుధవారం ములుగు రోడ్డులోని వెంకటేశ్వర గార్డెన్‌లో ఏర్పాటు చేసారు. త్రినగరిలోని వివిధ మతాలకు చెందిన మతపెద్దలతో పాటు, గణేష్ నవరాత్రి మండళ్ళ నిర్వాహకులు హాజరైన ఈ సమావేశానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అన్ని మతాలకు చెందిన ప్రజలు సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో పండుగలను జరుపుకుంటూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నపోటే అభివద్ధి వేగంగా జరుగుతుందని ప్రజలు గుర్తించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ అప్రమత్తంగా ఉన్నప్పటికీ ఏదేని చిన్న చిన్న సంఘటనలు జరిగితే వాటిని రాజకీయలకు ముడిపెట్టొద్దన్నారు. ఏవర్గం వారికైనా ఇతరుల వలన ఇబ్బందికర సమస్యలు తలెత్తితే, పరిష్కారానికై సంబంధిత అధికారుల దష్టికి తీసుకురావాలే తప్ప స్వతహాగా వ్యవహరించకూడదన్నారు.

ఇటీవల సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా అభ్యంతరకర పోస్టులు పెట్టి అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అట్టి పోస్టులను చూసినవెంటనే ప్రతిస్పందించకుండా, సంయమనం పాటిస్తూ అట్టిపోస్టుల్లో నిజనిజాలను తెలుసుకునే ప్రయత్నం చేయాలని, అందుబాటులో వున్నసంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలే తప్ప చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని ఒకవేళ ఉల్లంఘించిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడు వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని. ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ ఈసారి కూడా శాంతియుతంగా పండుగలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు, మత పెద్దలు సహకరించాలనికోరారు. ఈ సంవత్సరం నూతనంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల సమాచారాన్ని సంబంధిత పోలీస్ అధికారులకుతప్పకుండా తెలియచేయాలని తెలిపారు. అందువలన మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపే అవకాశం ఉంటుందని పోలీస్ గస్తీ నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ మండపాల వద్ద బాధ్యత కలిగిన నిర్వహణ కమిటీ సభ్యులు, సీసీ కెమెరా ఏర్పాటు, షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్వహణ సభ్యులు పోలీసులకు సహకరిస్తూ శాంతియుత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని కోరారు.

ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి బారి, ఏసిపిలు బోనాల కిషన్, డేవిడ్ రాజు, జితేందర్‌రెడ్డి, భోజరాజు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలతో పాటు మతపెద్దలు భద్రకాళి దేవాస్థానం ప్రధానపూజరి శేషు, తెలంగాణ అర్చన సంఘం అధ్యక్షుడు గంగు ఉపేందర్ శర్మకాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రూపాషా, మైనార్టీసెల్ సభ్యుడు దర్శన్ సింగ్, సామ్యూల్, అతీఖ్ రహమాన్, గణేష్ ఉత్సవ కమిటీ కో ఆర్డినేటర్ జైపాల్ రెడ్డి, ఉదయ్ కుమార్ మరికొందరు మత పెద్దలు పాల్గొన్నారు.

నిధుల కేటాయింపులో వివక్షపై కార్పొరేటర్ల నిరసన

నవతెలంగాణ-వరంగల్



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష పార్టీలకు నిధులతోపాటు అభివృద్ధిపై మాట్లాడే సమయం కూడా కేటాయిం చడం లేదని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట గురువారం బీజేపీ కార్పొరేటర్లు పత్రిక విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశం ప్రాంగ ణంలో కేసీఆర్ కేటీఆర్ జపంతప్ప వేరే అంశాల పై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. కార్పొరేషన్ నూతన పాలక వర్గం ఏర్పడిన నాటినుండి ఇప్పటివరకు ప్రతిపక్ష కార్పొరేటర్లకు ఒక్క రూపాయి కూడా నిధు లు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్ప డుతు న్నారని మండిపడ్డారు. ఇటీవల వర్షాలతో నగరం జలమయం అయితే ప్రాణ నష్టం వరద నష్టం జరిగినా స్పందించక పోవడం భాధగా ఉంద న్నా రు. రాష్ట్ర ప్రభుత్వం రూ.250 కోట్ల నిధులు ఇచ్చా నన్న కేటీఆర్ నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో కౌన్సిల్ వేదికగా చెప్పలేక పోతున్నారు. అసలు నిధులు విడుదల కాలేదని కేవలం పేపర్ల మీదనే గ్రేటర్ వరంగల్ అభివృద్ధి ఖర్చులు చూపెడుతున్నారని ఆరోపించారు. మేయర్ కూడా కార్పొరేటర్‌గా గెలిచే మేయర్ అయిందని అది గుర్తుంచుకుని నగర ప్రజలను ఒకే దృష్టితో చూడాలని హితువు పలికారు. కేంద్ర ప్రభుత్వం అమత్, హృదయ్, స్మార్ట్ సిటీ పథకాల కింద ఇచ్చిన నిధులు లేవని ఇందుకు భాహిరంగ చర్చకు సిద్ధంఅని సవాల్‌విసిరారు. మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు ఇచ్చిన నిధులే తప్ప మేయర్‌గా సుధారాణి గెలిచాక ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఎక్కడ ఖర్చు చేసారో ప్రజలకు చెప్పాలన్నారు. మేయర్‌కు ప్రజలపట్ల, ప్రతిపక్ష కార్పొరేటర్ల పట్ల గౌరవం లేదని అక్రమ సంపాదనపై మాత్రమే మక్కువ ఎక్కువన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు చాడ స్వాతి రెడ్డి, జలగం అనిత, గుజ్జుల వసంత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్ షా, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, సీనియర్ నాయకులు జలగం రంజిత్, గుజ్జుల మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థాయిని మరచి మాట్లాడడం సిగ్గుచేటు

నవతెలంగాణ-గీసుగొండ



ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం ఎండగడుతూ ప్రజాక్షేత్రంలో పని చేస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని మంత్రి సత్యవతిరాథోడ్ స్థాయిని మరచి విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ జిల్లా నాయకులు చాడ కొమురారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌లు హెచ్చరించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలో నిన్న పలు అభివృద్ధిపనుల్లో భాగంగాపాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే ధర్మారెడ్డిలు పరుశపదజాలం వాడడం తగదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మభ్యపెడుతూ 9ఏళ్ల కాలం గడిపినా బీఆర్ఎస్ నేతలు, కేసీఆర్, ఎమ్మెల్యే చీటర్లని మీ బీఆర్ఎస్ పార్టీ ఒక చీటర్ పార్టీ అని ,కేసీఆర్ ఎమ్మెల్యే చిటర్లని మండిపడ్డారు. మంత్రి సత్యావతిరాథోడ్, ఎమ్మెల్యే చల్లాబహిరం గంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిలి ప్రభాకర్, అప్పని కరుణాకర్, కుసం రమేష్, వజ్ర రాజు, సుభాష్, కో-అప్షన్ మెంబర్ ఎండి.రహీమ్, కాందరిసంతోష్, వెంకటేష్, నాగరాజు, గుండెకారి రాజు, వినయ్, మోటం స్వామి, మార్గం వెంకటేశ్వర్లు, రాజు, మోహన్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వపథకాల అమలు జరుగుతుందని బీఆర్ఎస్ గ్రామఇంచార్జీ బెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని జమాల్‌పురం గ్రామంలో గురువారం అభివద్ధి కార్యక్రమాలపై సర్పంచ్ పిడుగు రేణుక, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రవి ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి సాయిలు, బాల్లే వెంకటరాజు, గోపరాజు సారయ్య, అనిల్, మెరుగు నవీన్, మల్లేశం, గోపాల్‌రావు, జిల్లా అనిల్, గోపరాజు సంపత్, గోదారి సంపత్, పాలార రమేష్, సంపత్ రావు బండి సారయ్య, బండి సమ్మయ్య, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఏనుగల్ గ్రామ ఇంచార్జీలు ఏఎంసీ జితేందర్ రెడ్డి, మధుసూదన్ రావు ల ఆధ్వర్యంలో గృహలక్ష్మి, బీసీబంధు, దళిత బంధు పతాకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తక్కలపల్లి భాస్కర్ రావు, బోయినపల్లి యుగంధర్ రావు, తక్కలపల్లి వరద రాజేశ్వర్ రావు, సర్పంచ్ సంధ్యారాణి నర్సింగం, ఎంపీటీసీ కొల మల్లయ్య, ఉప సర్పంచ్ పెండ్లి రమేష్, మాసాని వెంకట్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంధం బాలరాజుప్రజా ప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి లేదు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యేను విమర్శించేస్థాయి ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ నాగరాజుకు లేదని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు రాజకీయ విచక్షణ కలిగిన వారని మంచేంటో చెడేంటో తెలుసుకో లేనివారుకాదన్నారు. ఈ సమావేశంలో ఏడు దొడ్ల జితేందర్‌రెడ్డి, జెడ్పీ కో-ఆప్షన్ ఎండి సర్వర్, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు, ఎంపిటిసి మాడుగుల రాజు, ఎర్రబెల్లి వెంకటేశ్వరరావు, బానోత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రముఖ న్యాయవాది గూళ్ల అశోక్‌కుమార్ మృతి

నవతెలంగాణ-నర్సంపేట



ప్రముఖ న్యాయవాది గూళ్ల అశోక్‌కుమార్ (52) మృతి చెందాడు. కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అశోక్ గురువారం తెల్లవారుజామున కన్నుమూశాడు. విద్యార్థిదశలో ఎస్‌ఎఫ్ఐలో అభ్యుదయ భావాలు అలువర్చుకున్నాడు. ఆ తర్వాత సీపీఐ (ఎం)సభ్యుడిగా,శాఖకార్యదర్శిగా అశోక్ పోరాటాలలో పాలుపంచుకున్నారు. న్యాయవాదిగా అనేక కేసుల్లో పేదల పక్షాన కోర్టులో విధించి అండగా నిలిచారు. అనారోగ్యానికి కొన్ని రోజులకు ముందు నర్సంపేట కోర్టులో ఏజీపీగా పని చేశారు. గూళ్ల అశోక్‌కుమార్ మృతి పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య, జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, నాయకులు గాదె ప్రభాకర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్‌యాదవ్, సీనియర్ న్యాయవాదులు అంబటిణ శ్రీనివాస్, సారంగపాణి, ఎస్కే రెహముద్దీన్, ఏజీపీ మోటూరి రవి, పుట్టపాక రవి, తదితరులు అశోక్ కుమార్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

యువత అవగాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-రాయపర్తి



ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ లైసెన్స్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాయపర్తి మండలం ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో కొనసాగుతున్న లైసెన్స్ మేళాకు కొత్తూరు, పోతిరెడ్డిపల్లి, పన్యానాయక్ తండాకు చెందిన సుమారు 200 మంది యువత విచ్చేయంగా గోపాల్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి పర్యవేక్షించారు. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.

బీఆర్ఎస్ నేతకు ఘన నివాళి

మండలంలోని పోతిరెడ్డి పల్లి బీఆర్ఎస్ నాయకుడు ఉడుగుల వెంకన్న అనారోగ్యంతో మరణించగా గోపాల్ రావు గ్రామానికి విచ్చేసి మతుని పార్థివా దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ ఆకుల సురేందర్ రావు, పూస మధు, అష్రాఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ గెలుపు ఖాయం : ఎమ్మెల్యే ధర్మారెడ్డి



నవతెలంగాణ-గీసుగొండ

కాంగ్రెస్, బీజేపీలు రాష్ట్రంలో గల్లంతయ్యాయని ఈసారి గెలుపుతో కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ సాధిస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మండలంలో పలు గ్రామాల్లో భారీవర్షంతో నష్టపోయిన రైతులకు గ్రామాల వారిగా పరిహారం చెక్కులను పంపిణీ చేశారు. వంచనగిరిలో 544 మంది రైతులకు రూ.80.38లక్షలు, శాయంపేటలో 870మంది రైతులకు రూ.65.50 లక్షలు, ఊకల్‌లో 974 మంది రైతులకు రూ.78.59లక్షల విలువైన నష్టపరిహారం చెక్కులను ఎమ్మెల్యే చల్లా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, తహసిల్దార్ రియాజుద్దీన్, ఎంపీడీవో వీరేశం, వ్యవసాయ అధికారి హరిప్రసాద్, సొసైటీ చైర్మన్ మండల వీరస్వామి,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

పలువురికి చల్లా పరామర్శ..

మండలంలోని కోనాయి మాకుల గామంలో కొద్దీ రోజులక్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన దోలే రమేష్ ని,అనారోగ్యంతో భాదపడుతున్న పోలీస్ బాబు రావుని పరామర్శించిన శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరగోని రాజ కుమార్, సర్పంచ్ దోలే రాధాబాయి చిన్ని, శిరీష శ్రీకాంత్, మార్గం రాజు, రాజేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

మేరీ మట్టి మేరీ దేశ్ ఉత్సవం

విజయవంతం : ఎన్‌వైకేవో అన్వేష్

నవతెలంగాణ-వరంగల్

నెహ్రూ యువ కేంద్రా వరంగల్ ఆధ్వర్యంలో మేరీ మట్టి మేరీ దేశ్ ఉత్సవంను ఘనంగా నిర్వహించామని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి చింతల అన్వేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఎక్స్ ఇండి యన్ ఆర్మీ సోల్జర్ కమల్ కుమార్ హాజరై దేశం కోసం మట్టి కోసం వారు చేసిన సేవలను గుర్తు చేశారు.ఎంతో మంది విద్యార్థులకు ఆద ర్శంగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువత తాము సేకరించిన మట్టిని కలశంలో వేసి దాని యొక్క గొప్పత నాన్ని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వాలంటీర్స్ రాకేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎంఎస్‌పీ రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాబోయే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని కోరుతూ కాశిబుగ్గలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద ఎంఎస్పి వరంగల్ తూర్పు ఇంచార్జ్ ఈర్లకుమార్‌మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు గురువారం రెండోరోజుకు చేరాయి. వీహెచ్పీఎస్ వరంగల్ జిల్లా మాజీ కన్వీనర్ బొమ్మకంటి సదిమాదిగ, టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ దీక్షలో కూర్చున్న వారికి పూలమాలలు వేసి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ట రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు జరిగే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి మాదిగ, మాదిగ ఉప కులాల చిరకాల ఆకాంక్షను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను మధుకర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఇనుముల పూర్ణయ్య, మెట్టుపల్లి రాధిక, ఆరెకటిక రాష్ట్ర నాయకుడు గోగికార్ క్రాంతి కుమార్, కొండ్ర రాజు, కలకోట గిరి, పెండ్యాల అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సీఈవో పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని సూర్యోదయ రైతు ఉత్పత్తి దారుల కంపెని లో సి ఈఓగా పని చేయడానికి ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సూర్యోదయ ఎఫ్ పీసీ చైర్మన్ బొబ్బాల కవిత గురువారం తెలిపారు. ఈ పోస్టుకు ఆగ్రికల్చర్ బీఎస్సీ,డిప్లమా ఆ పై చదివిన వారికి (ఎమ్మెస్సీ ఆగ్రికల్చర్) ప్రాధాన్యత ఇవ్వబడునని తెలిపారు. 35 ఏళ్లలోపు యువకులు, టూ వీలర్ కల్గి ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు బిజినెస్ స్కిల్స్, వ్యయసాయ అనుభవం కల్గి పర్వతగిరి మండలవాసులై ఉండాలని చెప్పారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు పూర్తి బయోడేటా తో మధర్ తెరిస్సా మండల సమాఖ్య పర్వతగిరి లో ఈ నెల 15,16 తేదీలలో మధ్యాహ్నం 12 గంటలలోపు దరఖాస్తులు సమర్పించాలన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమ్మెపై ప్రభుత్వ స్పందించాలి



నవతెలంగాణ-భీమదేవరపల్లి

అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం స్పందించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి జిల్లా సహాయ కార్యదర్శి పుల్ల అశోక్ లు అన్నారు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న సమయంలో భాగంగా గురువారం ఐసిడిఎస్ కార్యాలయాన్ని ముట్టడించారు అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీలు గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వ స్పందించకపోవడం బాధాకరమన్నారు అంగన్వాడి ఉద్యోగులను రెచ్చగొట్టే విధంగా సెంటర్ల తాళాలు పగల కొట్టడం దుర్మార్గపు చర్యలు అన్నారు తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయి అనుకుంటే అందుకు విరుద్ధంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం 26 వేల వేతనం గ్రాటివిటీ పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు 10 లక్షల ప్రమాద బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. సమ్మెనుమరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

అంగన్‌వాడీ టీచర్లను, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని 66వ డివిజన్ కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణలో నిరవదిక దీక్ష చేస్తున్న తెలంగాణ అంగన్‌వాడీటీచర్లు,హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలు, 5 సంవత్సరాలలోపు పిల్లలకు నిష్కల్మషంగా సేవలు చేస్తున్నారని వారికి కనసీ గుర్తింపు లేదని ఆవేధన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల సేవలను ప్రభుత్వం గుర్తించి వారి ఉద్యోగం పర్మినెంట్ చేయాలని కనీస వేతనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్ల రమేష్, దాసరి రాజు, మధుసూదన్, అంగన్‌వాడీలు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ సీడీపీఓ ఆఫీస్ ముందు అంగన్వాడీల ధర్నా

అంగన్‌వాడీలపై బెదిరింపులు మానుకోవాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

గత నాలుగు రోజులుగా అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్న అంగన్వాడీలు గురువారం హనుమకొండలోని సిడిపిఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని సీఐటీయూ జిందాబాద్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ధర్నాలో పాల్గొన్న తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించా ల్సిన రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పండుతుందని సమ్మె చేస్తున్న సంఘాలతో కాకుండా సమ్మెలో లేని ప్రభుత్వ అనుకూల యూనియన్ నాయకులతో చర్చలు జరిపి తప్పుడు అగ్రిమెంట్ చేశారని వెంటనే సమ్మె చేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని రాగుల రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం 2018 లో అంగన్వాడి ఉద్యోగులకు వేతనాలు పెంచిందని ఆ వేతనాలు ఇవ్వకుండా నాలుగున్నర సంవత్సరాలుగా అంగన్వాడీలతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని అన్నారు సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను అధికారులు ప్రజాప్రతినిధులు బెదిరింపులతో వేధిస్తున్నారని బెదిరింపులు మానుకొని సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించాలని రమేష్ హితవు పలికారు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో సమ్మెను ఉధతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు టి రమాదేవి సమ్మక్క రాజేశ్వరి బి హైమావతి శ్రీలేఖ వాణి రజియా అనసూయ లచ్చమ్మ లతోపాటు అంగన్వాడి టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే అతి విశిష్టమైన దర్గా : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ

కులాలకు అతీతంగా, మతాలకు అతీతంగా, అన్ని మతాలవారు దర్గా ఉత్సవాల్లో పాల్గొనడం మతసామరస్యానికి ప్రతిక అని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ప్రపంచంలోనే అతి విశిష్టమైన దర్గా మనది అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండగలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుందన్నారు.గురువారం హనుమకొండ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడారు. దర్గా ఉత్సవాలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి గిలాఫ్, చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్య మంత్రి కే సి ఆర్ నాయకత్వంలో ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివద్ధి కార్యక్రమాలు జరుగుతూన్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని మతాలకు,అన్ని పండుగలకు గౌరవిస్తూ, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో జీవించేలా చూస్తోందని తెలిపారు. ప్రతి పండుగను కూడా ప్రభుత్వమే అధికారికంగా జరుపుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ మొదలుకొని క్రిస్మస్ పండగ, రంజాన్ చాలా పండుగలను అధికారికంగా నిర్వహించడం తో పాటు కానుకలను సైతం అందజేస్తోందని వివరించారు.

ఆ శక్తులకు తెలంగాణాలో చోటు లేదు ....

ఇతర రాష్ట్రాలను చూస్తే మతాల మధ్య మనుషుల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ, అనేక కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. కానీ తెలంగాణాలో ఆ శక్తులకు తెలంగాణాలో చోటు లేదని తెలిపారు. అనేక సంక్షేమ పథకాలతోని ఈ ప్రభుత్వం అన్ని మతాలకు సంబంధించినటువంటి ఔన్నత్యాన్ని చాటుతుందని తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఇంతియాజ్, కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ అజీత్ ఖాన్, జిల్లాలోని మైనారిటీ నాయకులు కార్యకర్తల పాల్గొన్నారు.

బీకేఎంయు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

నవతెలంగాణ-హన్మకొండ

నవంబర్ 2 నుండి 5 వరకు బీహార్ రాష్ట్ర రాజధాని పాట్నాలో నిర్వహించే భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ మహాసభల జయప్రదం చేయడానికి విస్తతంగా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలని బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశానికి జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి అధ్యక్షత వహించగా ఆయన. ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ ఉపాధిహామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. సాగుభూములు, ఇండ్లస్థలాలు,పక్కా గహాల నిర్మాణం, వ్యవసాయ కార్మిక సమగ్ర సంక్షేమ చట్టంతో పాటు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో చర్చించి వాటి సాధన కోసం తగిన కార్యాచరణ ప్రణాళికలు రూ పొందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాల అమలులో విఫలమైనందున మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈనెల 17న హైదరాబాదులో జరుగు భారీ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కర్రె బిక్షపతి, మోతె లింగారెడ్డి, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, రాజమణి, బొట్టు బిక్షపతి, రాజయ్య, మంద సుమన్, తాళ్లపల్లి సురేష్, కందుల కవిత, దేవ రమ, గడ్డం లావణ్య పాల్గొన్నారు.

ప్రజా క్షేత్రంలోనే దళితబంధు లబ్దిదారులను ఎంపిక చేయాలి

నవతెలంగాణ-ఐనవోలు

ప్రజల సమక్షంలోనే దళితబంధు లబ్దిదారుల ఎంపికను చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత బంధు పథకానికి ప్రభుత్వ జీవో ఉండదు, పథకంలో జీవముండదన్నారు. గొప్ప చరిత్ర కలిగిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను కేసీఆర్ గత పదేళ్లుగా దారి మళ్లించి ఇప్పుడు ఎలక్షన్లు మొదలయ్యేసరికి నిరుపేద,పేద కుటుంబాలను పక్కకు పెట్టి, కారుగుర్తు పార్టీలో ఆర్థికంగా బలోపేతం అయిన వారికి అడ్డదారిలో అవకాశం కల్పించి ఒక్కరికి రూ.10 లక్షల రూపాయల చొప్పున పథకాన్ని వర్తింపజయాలన్నారు. అలా జరుగని పక్షంలో గ్రామ, మండల, జిల్లాలో ఉన్న అన్ని పార్టీల దళితులతో ఏకమై చలో కలెక్టరేట్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రతాప్, ఐనవోలు గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేలా భాస్కర్, గ్రామ యూత్ అధ్యక్షులు బరిగేలా భరత్, గ్రామ నాయకులు బరిగేలా రాజయ్య, బరిగేల ఆనందం పాల్గొన్నారు.

సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే వారసులు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రైతన్న సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అయినని ఈ పోరాటంతో సంబంధంలేని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతూ ఈ పోరాటాన్ని వక్రీకరిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల చక్రపాణి, టి.ఉప్పలయ్యలు అన్నారు. గురువారం తెలంగాణ రైతాంగ సాయుధపోరాట వారోత్సవాల్లో భాగంగా పెద్దమ్మగడ్డ అంబేద్కర్ నుండి ప్రభుత్వ స్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం హనుమకొండ నార్త్ మండల కార్యదర్శి గాదే రమేష్ అధ్యక్షతన సభలో వారు మాట్లాడారు.1946లో ఐలమ్మ పంటను దోచుకోడానికి జమీందారు విసునూరు రామచంద్రారెడ్డి గూండాలను పంపాడు. భీమిరెడ్డి నర్సింహారెడ్డి నాయకత్వంలో ఆంధ్రమహాసభ బందం, ఇలమ్మకు అండగా నిలిచి భూస్వామి గూండాలను తరిమివేసిందన్నారు. ఈఉత్సాహంతోనే ప్రదర్శనలో పాల్గొన్న దొడ్డి కొమురయ్యను 1946 జులై 4న నిజాం సైనికులు, రజాకార్ మూకలు పొట్టనబెట్టుకున్నారని ఆగ్రహించిన ప్రజలు భూస్వామి గడి మీద దాడి చేసారన్నారు. ప్రజల ఆగ్రహందావానంలా అనేక గ్రామాలకు విస్తరించించడంతో భూస్వాములు హైదరాబాద్ పారిపోయారు. 1946న కమ్యూనిస్టు పార్టీ సాయుధ తిరుగుబాటుకు పిలుపు నివ్వడంతో పుచ్చలపల్లి సుందరయ్య సారధ్యంలో పోరాటం సాగింది. ఆంధ్రప్రాంతం నుంచి కమ్యూనిస్టులు ఆయుధాలు, నిధులు సమకూర్చగా అనేకమంది కార్యకర్తలు తరలివచ్చి ప్రత్యక్షంగా పాల్గొన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంచిన పోరాటం అది. మూడువేల గ్రామాల్లో గ్రామరాజ్యాలు స్థాపించారన్నారు. 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యంరావడంతో తరువాత సాయుధ రైతాంగ పోరాటం తీవ్రతరమై నిజాం రాజరికం కూలిపోయే పరిస్థితి ఏర్పడింది. అదే జరిగితే హైదరాబాద్ రాజ్యం మీద కమ్యూనిస్టుల ప్రాబల్యం ఫలితం ఎట్లా ఉంటుందో ఊహించుకున్న నెహ్రూ-పటేల్ పాలకులు 1948 సెప్టెంబర్ 13న యూనియన్ సైన్యాలను పంపారు. కొనఊపిరితో ఉన్న నిజాం ప్రభుత్వం ఐదవరోజే చేతులెత్తేసి విలీనానికి అంగీకరించింది. యూనియన్ సైన్యాలను తెలంగాణ రైతాంగం స్వాగతించింది. విలీనాన్ని కమ్యూనిస్టు పార్టీ స్వాగతించింది. కానీ సైన్యాల అసలు ఉద్దేశం బయటపడటానికి ఎన్నోరోజులు పట్టలేదు. జమీందార్లకు రక్షణగా, రైతాంగం మీద విరుచుకుపడ్డారు. రైతాంగం తిరస్కరించిన రాజునే మళ్ళీ వారి నెత్తిన రాజప్రముఖ పేరుతో నియమించింది ఇండియన్ యూనియన్ ప్రభుత్వం, అప్పటికే రైతులు స్వాధీనం చేసుకున్న భూముల రక్షణ కోసం సాయుధ పోరాటం కొనసాగింది. నెహ్రూ ప్రభుత్వం "రక్షిత కౌల్దారీ చట్టం, 1951 తెచ్చిన తర్వాత 1951 అక్టోబర్ 21న సాయుధ పోరాట విరమణ జరిగింది. ఈ పోరాటంలో నిజాం పాలనలో 1500 మంది కార్యకర్తలు, రైతులు మరణిస్తే, యూనియన్ సైన్యాల దాడిలో 2500 మంది మరణించారు. భూస్వామ్య దోపిడీకి, రాచరిక నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటమిది. రాజు ముస్లిం. జమీందార్లు హిందువులు, రజాకార్లు ముస్లింలు, వారి అద్దాలు భూస్వాముల గడీలు, ఇక్కడ దోపిడీకి, అణచివేతకు మతం అడ్డురాలేదు.

కామ్రేడ్స్ అసోసియేషన్ ప్రారంభించినవారు ఆలం ఖుంద్మిరి, ముఖ్యం మొహియుద్దీన్, రాజ్ బహదూర్ గౌర్ తదితరులు, నిజాం నిరంకుశత్వాన్ని దునుమాడి అమరుడైన కలం యోధుడు షోయబుల్లాఖాన్, రాజు సహకారంతో జరిగిన భూస్వామి దాడిలో మరణించిన బందగీ ముస్లిం. ఐలమ్మ పంట మీద దాడిచేసింది రామచంద్రారెడ్డి. ఆ దోపిడీని ప్రతిఘటించింది భీమిరెడ్డి బందం. భూస్వామికి మద్దతుగా రంగంలో దిగిన సైన్యం ముస్లింలు, ప్రాణాలొడ్డినవాడు కొమురయ్య. ఇక్కడ మత భావాలకు తావులేదు. ఎ శ్రమ దోపిడీ మీద, దౌర్జన్యాల మీద సాగిన తిరుగుబాటు. కేవలం తెలంగాణ ప్రజల మధ్య మతపరమైన విభజన సృష్టించి, రాజకీయ లబ్ది పొందేందుకే, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి మతం రంగు పులుముతున్నారు. చరిత్రను వక్రీకరిస్తున్నారు. తెలంగాణ ప్రజలు చైతన్యం ప్రదర్శించాలి. శ్రామికులు ఐక్యంగా నిలవాలి. బీజేపీ-ఆర్ఎస్ఎస్ల ఎత్తుగడలను ఓడించాలనీ, సామరస్యాన్ని కాపాడాలనీ పిలుపునిస్తున్నాం. సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నార్త్ కమిటీ సభ్యులు భాస్కర్ శ్రీదేవి స్వప్న రజిత అభిరామ్ రాజు తీగల సుదన్ రాంబాబు, క్రాంతి, రమణ చారి, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే మహిళా దొంగల హల్‌చల్

హసన్‌పర్తిలో చోరికి యత్నించిన ముగ్గురు మహిళలు

ఓనర్ అప్రమత్తతతో అడ్డంగా దొరికిన మహిళా దొంగ

పరారీలో మరో ఇద్దరు మహిళా దొంగలు



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో మండల కేంద్రంలో ముగ్గురు మహిళా దొంగలు గురువారం పట్టపగలే హల్‌చల్ చేశారు. పట్టపగలే ఇంటికి తాళం వేసి ఉన్నదనుకొని చోరికి యత్నించారు. ఓనర్ అప్రమత్తతతో ఓ మహిళా దొంగఅడ్డంగా దొరికిపోగా మరో ఇద్దరు మహిళా దొంగలు పరారీలో ఉన్నారు. పోలీసులు, బాదితుల కథనం ప్రకారం మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ గల్లీలో కోరె కుమారస్వామి, కోమల దంపతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గురువారం దంపతులిద్దరు ఇంటి ముందు తాళం వేసి ఇంట్లో పడుకున్నారు. ఈ క్రమంలో ముగ్గురు మహిళా దొంగలు ఇంట్లో ఎవరు లేకపోవడంతోనే ఇంటికి తాళం వేసి ఉందనుకున్నారు. ముగ్గురు మహిళా దొంగల్లో ఒకరు సుజాత విద్యానికేతన్ గల్లీ మొదట, మరోకరు చోరికియత్నించిన ఇంటి గేటు ముందు కాపలాగా ఉండడంతో మరో మహిళ ఏకంగా ఇంటి ఆవరణలోకి చేరుకొని ఇంట్లోఉన్న సామాను సర్దుతోంది. ఈ చప్పుడుకు ఇంటి యజమాని కుమారస్వామి భార్య కోమల ఎవరో వచ్చినట్లు గుర్తించి నిద్ర నుంచి మేలుకొని గేటు వద్ద ఉన్న మహిళను పసగట్టి ఎవరు మీరు అంటుండగానే కోమలపై దాడికి యత్నించి తప్పించుకునే ప్రయత్నం చేసింది. ఇంతలో ఇంట్లోనుంచి మరో మహిళా దొంగ ఎదురుపడ్డది. వెంటనే అప్రమత్తమై న ఇంటి యజమాని భార్య కోమల దొంగలు.. దొంగలు అంటూ కేకలు వేస్తూ ఇం ట్లో నుంచి పరుగెత్తుకుంటు వస్తున్న ఆ మహిళా దొంగను పట్టుకొని డయల్ 100 ఫోన్‌కు సమాచారం అందించి పోలీసులకు అప్పగించింది.

బ్లూకోల్ట్స్ పోలీసులు ఆ మహి ళ ఫింగర్ ప్రింట్స్ సేకరించి వివరాలను తెలుసుకోగా జమ్మికుంట ప్రాంతానికి చెందినట్లుగా హసన్‌పర్తి పోలీసులు గుర్తించారు.ఆ మహిళాపై జమ్మికుంట పోలీ సు స్టేషన్‌లో కూడా పలు దొంగతనాల కేసులు ఉన్నట్లు అక్కడి పోలీసులు వెల్ల డించారు. వెంటనే అప్రమత్తమైన బ్లూకోల్ట్స్ పోలీసులు ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపికి సమాచారం అందించి పట్టుబడిన మహిళా దొంగను పోలీసు స్టేషన్‌కు తరలించా రు. అనంతరం ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి ఆదేశాల మేరకు ఎస్సైలు అశోక్, రాజు, సురేష్‌లు పోలీసు సిబ్బందితో కలిసి మూడు టీములుగా ఏర్పడి పారిపోయిన ఇద్దరు మహిళా దొంగల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మహిళా దొంగను పట్టుకోవడంలో సాహసం ప్రదర్శించిన కోరె కోమలను ప్రజలు అభినందించారు.

సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ మరింత సులభం

వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పోలీసులు ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే నేరాల నియంత్రణ సాధ్యప డుతుందని వరంగల్ పోలీస్‌కమిషనర్ తెలియజేసారు. వరంగల్ కమిషనరేట్ కొద్ది రోజుల క్రితం జరిగిన వరుస అపార్ట్‌మెంట్ల చోరీలకు పాల్పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టుతో పాటు, వారి నుండి రూ.2 కోట్ల విలువైన రెండు కిలోల పైగా బంగారాన్ని అభర ణా ల స్వాధీనంచేసుకోవడం వరంగల్ పోలీస్ కమిషనరేట్‌దర్యాప్తు బందానికి పూర్తి సహకారాన్ని అందించి నిందితులను పట్టుకోవడం కీలకంగా నిలిచిన కర్నూలు జిల్లానాల్గవ పట్టణ ఇన్స్పెక్టర్ శంకరయ్య, కానిస్టేబుళ్ల శ్రీనివాస్, నాగ రాజులను సీపీ గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ అంతరాష్ట్ర నేరస్థులను పట్టుకోవడంలో ప్రధాన భూమిక పోషించిన ఇన్స్పెక్టర్ శంకరయ్యతో పాటు వారి సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, సంచలన కేసుల్లో నిందితులను ఎంత తక్కువ సమయంలో అరెస్టు చేస్తే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందని. అలాగే ఇరుగు పొరుగు జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన పోలీసులు నేరస్థుల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఎలాంటి నేరస్థులపై పట్టుకోవడం చాలా సులభమవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, క్రైమ్స్ ఏసిపి మల్లయ్య, ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యప్రసాద్, శంకర్ నాయక్, కరుణాకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయాలి

రవీంద్ర ఉత్తమ్‌రావు దళ్వి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 17న హైదరాబాద్ తుక్కుగూడలో టీపీసీసీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తమ్ రావు దళ్వి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభ విజయవంతానికి గురువారం నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయభేరి సభకు పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి జనసమీకరణ చేయాలని, తెలంగాణ ఇచ్చిన తర్వాత తొలిసారి ఈనేల మీద అడుగు పెడుతున్న తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారికి పెద్దఎత్తున స్వాగతం పలకాలని, ఈ సభతో మనం ఎన్నికల శంఖారావం పూరించి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు బంద్రు శోభారాణి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, నమిండ్ల శ్రీనివాస్, జన్ను సుధాకర్, పొరెడ్డి మహేందర్ రెడ్డి, తొట్ల రాజు యాదవ్, అజయ్, మహేష్‌గౌడ్,శ్రీకాంత్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తంగలపల్లి తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించాలంటే పట్టుదలతో కషి చేయాలని అవినాష్ డైరెక్టర్, ఇన్చార్జి సాహిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. అవినాష్ కాలేజ్ ఆఫ్‌కామర్స్‌కళాశాల ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ నయీమ్ నగర్ లో ప్రెసిడెంట్ దాబాహోటల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే ఏర్పరచుకున్న లక్ష్యాలను ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ క్రమశిక్షణతో ముందుకు సాగా లన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అవినాష్ కాలేజీ అఫ్ కామర్స్ కాలేజీ అధ్యాపకులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

న్యూ శాయంపేట భూనిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

ఎమ్మెల్యేను కలిసిన సీపీఎం ప్రతినిధి బృందం



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ న్యూ శాయంపేట భూ నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని కోరుతూ గురువారం హన్మకొండలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాస్యం వినయ భాస్కర్ కు సిపిఎం జిల్లా సెక్రెటరీ బొట్ల చక్రపాణి మరియు కాజీపేట మండలం నాయకులు వస్కుల వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తో పార్టీ జిల్లా సెక్రెటరీ బోట్ల చక్రపాణి మాట్లాడుతూ గతంలో న్యూ శాయంపేట దళితులు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చారని వారు రెండు తరాలనుండి ఆ భూమిని అనుభవిస్తూ వచ్చారని, అలాంటి భూమిని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకి ప్రభుత్వం తీసుకున్నదని కాబట్టి వారికే న్యాయంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఈ సమస్యపై దాస్యం ప్రతిస్పందిస్తూ సిపిఎం ప్రతినిధుల బందం కోరిన విధంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు భూ నిర్వాసితులకే తప్పకుండా ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన సిపిఎం ప్రతినిధి బందంలో బొట్ల చక్రపాణి తో పాటు వస్కుల మల్లేశం, దయాకర్, కొట్టే శివ, మంద కుమార్, ఎం.చుక్కయ్య, సిపిఎం మల్లేశం తదితరులు ఉన్నారు.

చేపపిల్లల పంపిణీతో మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-హసన్‌పర్తి

మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ చెరువులు, కుంటలలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తి పెద్ద చెరువులో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ గురువారం ప్రత్యేక పూజలు చేసి రూ.1.85 లక్షల విలువగల 3 లక్షల 22 వేల ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేప పిల్లలను పెంచే ఆర్థిక స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కార్పో రేటర్ గురుమూర్తి శివకుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఉస్మానియా యూనివర్సిటీ టీఆర్ఎస్వీ నాయకుడు పెద్దమ్మ రమేష్, ముదిరాజ్ సంఘం నాయకులు పిట్టల కుమారస్వామి, శీలం పృథ్వీరాజ్, పెద్దమ్మ నర్సింహరాములు, పెద్దమ్మ శ్రీనివాస్, పిట్టల ముక్తీశ్వర్, సారంగపాణి, అరవింద్, పెద్దమ్మ సమ్మక్క, జీర్ర అనిల్‌కుమార్, డివిజన్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి సంస్థలో జేఏసీ సంబరాలు



నవతెలంగాణ-హన్మకొండ

ఎల్ఐసి వరంగల్ డివిజనల్ ఆఫీస్ ఆవరణలో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఐసి సంస్థలో 30శాతం ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్న సందర్భంగా వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సుబ్రమణ్యం పాల్గొని ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. జాక్ నాయకులు ప్రభాకర్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, వెంకట రమణ ఆఫీసర్స్ అసోసియేషన్,భాస్కర్ పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ప్రసంగించారు. క్లాస్‌వన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరమణ మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగులంతా ఐక్యతతో సాధించిన 30శాతం ఫ్యామిలీ పెన్షన్ వలన పెన్షనర్ కుటుంబాలకు మేలు జరిగిందని చెప్పారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లోవున్న ఫ్యామిలీ పెన్షన్ కోసం సిగ్నేచర్ క్యాం పెయిన్, ప్రజా ప్రతినిధులు ఎంపీల చే ప్రధానమంత్రికి రాసి లెటర్స్, ఫైనాన్స్ మినిస్టర్ ను కలిసిన్యాయమైన డిమాండ్‌ను వెంటనే పరిష్కరించాలని ఏఐఎఫ్ఎఫ్ ప్రతినిధులు కలిసి కోరడం, సమ్మెకు పిలుపు నివ్వడంవంటి పోరాటరూపాల ద్వారా కేంద్రం ఈనెల 11న 30శాతం ఫ్యామిలీ పెన్షన్ పెంపునకు ప్రకటన చేసిందని తెలిపారు.

ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేసే కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యుల రైజ్ చేయాలని తెలంగాణ ప్రభుత్వ పాలిటెక్నిక్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు మారెపల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు. ఉద్యోగుల రెగ్యుల రైజ్ లక్ష్యంగా ఈనెల 16న ఇందిరా పార్కులో జరగనున్న సంగ్రామ సభకు ప్రతీ ఉద్యోగి విధిగా హాజరుకావాలని పిలుపునిచ్చారు.

తుక్కుగూడ విజయభేరి సభకు తరలేందుకు సిద్ధం

నవతెలంగాణ-బచ్చన్నపేట



ఈనెల 17న కుక్క కూడా విజయ సభకు భారీగా తరలేందుకు బచ్చన్నపేట మండలం నుండి అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు ప్రజలు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారని కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ మాజీ పీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆధ్వర్యంలో మండలం నుండి గ్రామ శాఖ అధ్యక్షుల నుండి, కార్యకర్తలు మండల అధ్యక్షులు కార్యదర్శులు ఈరోజు సమావేశమై విజయభేరి సభకు భారీగా తరలి వెళ్లేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈసారి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకటరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట బీఆర్ఎస్ పార్టీలో భగ్గుమన్న వర్గపోరు

రెండు వర్గాలుగా విడిపోయి ఘర్షణకు దిగిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-నర్మెట్ట



నర్మెట్ట మండలం గండిరామారం మల్లన్న గండి రిజర్వాయర్ చేప పిల్లల పంపిణీ కార్యక్రమన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదంటూ అధికారులు, ప్రజాప్రతినిధులపై మండిపడ్డ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు గౌస్, నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అగిరెడ్డి, లేకుంట ఎంపీపీ గోవర్ధన్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు శివరాజు, జెడ్పీటీసీ శ్రీనివాస్ స్థానిక సర్పంచ్ జలశ్వేత కిషన్, చేపల పంపిణీ ప్రారంభం చేయడంతో రెండు వర్గాల మధ్య గొడువలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీలో సీనియర్ నాయకులకు తగిన ప్రాధన్యత లేదని సీనియర్ నాయకులు మండిపడ్డారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి : ఏసీపీ రఘుచందర్

నవతెలంగాణ-జఫర్‌గడ్



సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఏసీపి రఘుచందర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో వాసవి కళ్యాణ మండపంలో గురువారం గణేష్ విగ్రహాల మండప నిర్వాహకులకు, ముస్లిం పెద్దలకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఏసీపి హాజరై మాట్లాడుతూ విగ్రహం మండప నిర్వహకులు మండపం ఏర్పాటుకు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని నిర్వహణకు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు పోలీసులకు సహకరించాలని సూచించారు. రానున్న గణేష్ చతుర్థి, మిలాద్ ఉల్ నబీ పండుగలు మత సామరస్యం, సహోదర భావంతో పండుగల జరుపుకోవాలి. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ బాధ్యత తీసుకోవాలన్నారు. పోలీస్ తరఫున బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేకుండా జాగ్రత్తగా తీసుకోవాలని తెలియజేశారు. గణేష్ మండపాల నిర్వహకులు కమిటీ సభ్యుల వివరాలు ఫోన్ నెం బర్లు మండపాల వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్ ,సిఐ శ్రీనివాస్, ఎస్సై మహేందర్, మండప నిర్వాహకులు బిక్షపతి, జ్యోతి యాకయ్య మెరుగు నరసింగం, పోలీస్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

సింగరాజుపల్లి గ్రామానికి చెందిన అన్నారపు సోమన్న (38) అనారోగ్యంతో మరణించగా గురువారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మృతదేహానికి పూల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సోమన్నకు ఇద్దరు కూమార్తెలు, కుమారుల ఉన్నత విద్య వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని సుందర్ రాంరెడ్డి అ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, గడ్డం రాజు, రచ్చ ఎల్లప్ప, కొండా చిన్న బుచ్చిరెడ్డి, దాసగాని బిక్షపతి, కత్తుల సోంరెడ్డి, నోముల వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మానవ మేధస్సుకు నిలువుటద్దం మోక్షగుండం

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఏటా సెప్టెంబర్ 15వ తేదీన భారత్ శ్రీలంక మరియు టాంజానియాతో కలిసి జాతీయ ఇంజినీర్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది. భరతమాత ముద్దు బిడ్డ,ఎన్నో ప్రాజెక్టుల రూపశిల్పి అయిన సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య పుట్టిన రోజు అయిన సెప్టెంబర్ 15న ఇంజినీర్స్ డేను జరుపుకుంటారు. అంతేకాదు భావి భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి ఇంజినీర్‌ను ఈ సందర్భంగా సత్కరించడం జరుగుతుంది. ఇంజనీరింగ్ విద్యా రంగంలో మోక్షగుండం సహకారం గణనీయమైనది. ఆధునిక భారతదేశంలో ఆనకట్టలు, రిజర్వాయర్లు మరియు హైడ్రో-ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌ల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఇంజినీర్‌గా ఆయన పరిగణించబడతారు. 1968లో, భారత ప్రభుత్వం సర్ ఎం విశ్వేశ్వరయ్య జయంతిని ఇంజనీర్స్ డేగా ప్రకటించింది. 1955లో సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యను కేంద్ర ప్రభుత్వం భారత అత్యున్నత పౌరపురస్కారం భారత రత్నతో గౌరవించింది.

తల్లిదండ్రుల పేరుతో సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథ్ పల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంబటి రాజయ్య గౌడ్ తన తల్లిదండ్రులు ఎల్లమ్మ చంద్రయ్య గౌడులస్మారకార్థం గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్.. శవ పేటిక.. సిమెంటు బెంచీలు, లక్ష రూపాయలు అందజేశారు. దీనితో గ్రామస్తులు ఆయన సేవలను కొనియాడారు. జనగామ శ్రీ సాయిలయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మణాలు పొందుతున్నారు. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యం ప్రతి ఒక్కరికి ఉండాలని గ్రామ సర్పంచ్ తూముకుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్320 ఆఫ్ గవర్నర్ వెంకటేశ్వర రావు, సర్పంచ్ మాజీ నామాల బుచ్చయ్య గౌడ్ నిమ్మ రాంరెడ్డి, కుర్ర రాజు గౌడ్, రాజమౌళి లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి : రవీందర్

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం రాబోయే పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టి ఆమోదింప చేయాలనీ డిమాండ్ చేస్తూ గౌరవ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షలు నేటితో 3వరోజుకు చేరుకున్నాయి. ఈరోజు ఈదీక్షలకు ఎంఎస్‌పీ జిల్లా నాయకులు సందేన రవీందర్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. ఈదీక్షకు ఎంఎస్‌పీ మండల ఇంచార్జి నర్సింగ రవి మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిజెపికి ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం నిజాయితి చిత్తశుద్ధి ఉంటే 59 ఉప కులాలకు ఉపయోగపడే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కల్పించి అందరికీ న్యాయం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడితే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత 100 రోజుల్లో వర్గీకరణ చేయక 9 సంవత్సరాల నుండి కాలయాపన చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణను బిజెపి విస్మరిస్తే అత్యధిక జనాభా కలిగిన మాదిగల మద్దతు లేకుండా తెలంగాణలో ఎలా మనుగడ సాగిస్తారో తెల్చుకుంటామని, బిల్లు తేకపోతే బిజెపి భూస్థాపితం చేసేలా పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ దీక్ష కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు నల్ల ఉపేందర్ మాదిగ, నల్ల సత్యం మాదిగ శాగ ప్రభాకర్, మాదిగ మూలకుంట్ల యాదగిరి మాదిగ ,జగ్గం దేవయ్య మాదిగ నల్ల ఐలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వీఆర్ఏ ఆత్మహత్య

నవతెలంగాణ-లింగాలఘనపురం

విఆర్ఏ ఉద్యోగి సంధ్య కిరణ్ (30) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. జనగామ జిల్లా ఉద్యోగ రీత్యా జనగామ జిల్లా లింగాలఘనపురం మండల పరిధిలో విఆర్ఏగా పనిచేస్తూ బదిలీ పై హైదరాబాద్ శివారులో బండ్లగూడెంకు జూనియర్ అసిస్టెంట్‌గా వెళ్లారు. ప్రాంతంలో పనిచేయడం వలన మానసికంగా కృంగి పోయి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలికి 2సంవ్సరాల పాప, 4సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

మెరుగైన వైద్య సేవలకు చర్యలు

నేడు మెడికల్ కళాశాల ప్రారంభం - ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి. కలెక్టర్ శివలింగయ్య





నవతెలంగాణ-జనగామ

రాష్ట్రంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. నేడు(శుక్రవారం)జనగామ జిల్లాలోని చంపక్‌హిల్స్‌లో ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వర్చువల్ పద్ధతి ద్వారా ప్రారంభించనున్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జిల్లా కలెక్టర్ శివలింగయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుందన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి అధిక సంఖ్యలో తరలిరావాలని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరించినప్పటికిని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో నూతనంగా 27 వైద్య కళాశాలలను ఏర్పాటు చేశారన్నారు. జిల్లా కేంద్రంలో ప్రారంభమవుతున్న వైద్య కళాశాల జనగామ ప్రాంతానికి చెప్పుకోదగిందన్నారు. ప్రజా సంక్షేమాలను పట్టించుకోని కాంగ్రెస్, బిజెపి పార్టీలు పనికిరాని మాటలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్నా యన్నారు. కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ నేడు ప్రారంభించబోయే వైద్య కళాశాల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి అన్నారు. విద్యార్థులకు తరగతి గదులు ఉండడానికి హాస్టల్ వసతి తదితర సౌకర్యాల ను ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.సిద్దిలింగం, డీసీపీ సీతారాం, వైద్యశాఖ అధికారులు కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి తరలి రండి : జెడ్పీ చైర్మన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని జనగామ జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సముద్ర రెడ్డి పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాల ప్రారంభోత్సవానికి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు 20 వేలకు పైగా కదిలి రానున్నట్లు ఆయన తెలిపారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గము నుండి వచ్చేవారు జిల్లా కేంద్రంలోని ప్రెసిడెంట్ గ్రౌండ్‌లో, పాలకుర్తి నియోజకవర్గం నుండి వచ్చేవారు స్థానిక కలెక్టరేట్ ఎదుట, కలుసుకోవాలన్నారు. అనంతరం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో ఉన్న జనగామ నియోజకవర్గం నుంచి వచ్చే వారితో కలిసి ప్రారంభోత్సవ స్థలం వరకు ర్యాలీగా కదలి వస్తారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పి. జమున, జనగామ పిఏసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు బండ పద్మ, డాక్టర్ సుధా సుగుణాకర్ రాజు, బీఆర్ఎస్ రఘునాథ్‌పల్లి మండల అధ్యక్షుడు వారాల రమేష్, నాయకులు మారుజోడు రాంబాబు, యాదగిరి రెడ్డి, నామాల బుచ్చయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి : జెడ్పీటీసీ

లింగాలఘనపురం : నేడు రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా 9 మెడికల్ కాలేజీలు వర్చ్యువల్‌గా ప్రారంభమయ్యే కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలో కూడా ప్రారంభమవుతుండగా జరిగే సభను విజయవంతం చేయాలని భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపు ఇచ్చారు. గురువారం మండలం కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ హాలు స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గ పార్టీ అభ్యర్థి కడియం శ్రీహరి ఆదేశాల మేరకు సన్నాహక సమావేశం హాజరై పార్టీ ప్రతినిధులు, పార్టీకి సంబంధించిన ప్రజా ప్రతినిధులుకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్ ఉంగరాల శ్రీదర్, కృష్ణ ,పాక్స్ చైర్మన్ బుషిగంపల ఉపేందర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేష్ , జిల్లా నేతలు మార్పు శ్రీనివాస్ రెడ్డి, వంగ నాగరాజు, అంతగల్ల రామచందర్ ,మాజీ జెడ్పీటీసీ పొకల శంకరయ్య, గుర్రం యాదగిరి, మాజీ మండల అధ్యక్షులు ఎదునూరి వీరన్న, పాక్స్ డైరెక్టర్ గుర్రం బాలరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు జెగ్గం ఆనంద్, మార్కెట్ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, కొత్తకొండ గోవర్దన్, ఎడ్ల రాజు, మండల కోఆప్షన్ మెంబర్ ఎండీ జాని తదితరులు ఉన్నారు.

పోచమ్మ బోనాలతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-జనగామ



విద్యాశాఖలో ఏళ్ల తరబడి విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ పోచమ్మ తల్లికి బోనాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. దీక్షా శిబిరం నుండి ఉద్యోగులు బోనాలు చేసి పోతురాజుల వేషధారణలో పోచమ్మ తల్లికి శివాలయం వరకు ర్యాలీ తీసి నైవేద్యం చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రతినిధులు గోలి రవీందర్ రెడ్డి, తాడోజు రమేష్, బైరగొని దయాకర్ గౌడ్, అంకేశ్వరపు హరిప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా శ్రమ దోపిడీకి గురవుతూ విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తెలంగాణ ప్రభుత్వం వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా నిరసన దీక్షలు చేపడుతున్న తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖరితో స్పందించకపోవడం విడ్డూరమని అన్నారు. పాలకులు స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు తక్షణమే భారత అత్యున్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పును అనుసరించి ఉద్యోగులందరికీ సమానపని సమాన వేతనం చెల్లించాలన్నారు. మండల విద్యాశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ నూతన పోస్టులు మందులు చేసి వాటిలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమపతీకరించాలని కోరారు. పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను ఒకేషనల్ టీచర్ గా గుర్తించాలని, 12 నెలల పూర్తి వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న సౌకర్యాలు అన్నిటిని వర్తింపజేయాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం మేల్కొని సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాలలో వెలుగులు నింపాలని పోచమ్మ తల్లిని వేడుకున్నట్లు, బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు మేకల సుమలత, పోల రాజేశ్వరి, వీరగోని మంజుల, వడకాని రజిత, రమణ కుమార్, పుష్పలత, మహాలక్ష్మి కుసుమ రజిత, మహాలక్ష్మి, జ్యోతి, రాధిక, ప్రజ్ఞాపురం వెంకటేశ్వర్లు, జ్ఞానానందం, బాకీ వెంకటేశ్వర్లు, సమ్మయ్య, లింగయ్య, గోరంట్ల యాదగిరి, రొయ్యల రాజు, బక్కం రాజ్ కుమార్, సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘనపురం



కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22 వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ గురువా రం మండల కేంద్రంలోని సంఘం ఆఫీసులో జిల్లా కమిటీ సభ్యులు బసవగాని మహేందర్, బైరు కుమారస్వామి, గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ ఆవిష్కరణకు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది చనిపోవడం, కాళ్ళు చేతులు విరగడం, నడుము పడిపోవడం జరుగుతుంది.రాష్ట్రంలో రెండు రోజులకు ఒకరు చనిపోతున్నారు. వీరి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, సేఫ్టీ మోకులు ఇవ్వాలని, సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, 2023-24 బడ్జెట్‌లో గీత కార్మికులకు కేటాయించిన డబ్బులు వెంటనే విడుదల చేయాలని, మునుగోడు ఉప ఎన్నికలలో కేటీఆర్, ఎక్సైజ్ మినిస్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, తదితర 18 డిమాండ్లు పరిష్కారం కోసం 22న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాదిమందిగీత కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుంతల అయోధ్య, వడ్లకొండ వెంకటేష్, గంగాపురం శ్రీనివాస్, బుసిగంపల సమ్మయ్య, బసవగాని విటల్, కేజీకేఎస్ అధ్యక్షులు వరంగల్ మల్లేశం, బెజ్జం చంద్రయ్య, పులకరం స్వామి, బోయిని సత్తయ్య, బోయిని శివాలస్వామి, బెజ్జం ఆంజనేయులు, బోయిన, సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్, ఎడ్ల తిరుపతి, బోయిని శివకృష్ణ, పులక రం యాకయ్య, బోయిని శీను, బోయిని లక్ష్మణ, బోయిని సత్యనారాయణ, బోయిని శీను, బోయిని యాకు బెజ్జం కృష్ణ పాల్గొన్నారు.

కొడకండ్ల : కల్లుగీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22న ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా వాల్‌పోస్టర్‌ను కల్లుగీత కార్మిక జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్య వెంకట మల్లయ్య ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలో పనస చంద్రమౌళి దేశ గాని శ్రీశైలం గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది కల్లుగీత కార్మికులు కల్లుగీస్తూ జీవనం సాగిస్తున్నారని వారి సమస్యలను పరిష్కారం కోసం ఈ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికులు సతీష, నాగరాజు, శ్రీనివాస్, ఉపేందర్, సత్తయ్య, ఉప్పలయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సంగ్రామ సభను విజయవంతం చేయండి

రాపర్తి రాజు

నవతెలంగాణ-జనగామ



ఈనెల 16న హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో తెలంగాణ కాంట్రాక్టు హౌవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నేతృత్వంలో జరిగే సంగ్రామ సభకు కాంట్రాక్టు హవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని తెలంగాణ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షులు రాపర్తి రాజు కోరారు. గురువారం జిల్లా కేం ద్రంలోని కలెక్టరేట్లోవివిధ ప్రభుత్వ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను కలిసి సంగ్రామ సభ విజయవంతం చేసేందుకు రావాలని సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగారాపర్తి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి నిండు అసెంబ్లీలో ప్రకటన చేశారన్నారు. ప్రకటన చేసి 9 సంవత్సరాలు గడిచిన ఇక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్టు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫల మైందని విమర్శించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని వివిధ డిమాండ్ల సాధన కోసం కార్యాచరణ రూపొం దించడానికి ఏర్పాటు చేసిన సంగ్రామ సభకు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సిబ్బంది తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ యూనియన్ నాయకులు సిబ్బంది పి.స్వరూప, సబితా, ఉమా, మహేశ్వరి, హఫీజ అమీనా, మహాబీ, జి.సబిత, లావణ్య, బాబు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పోషకాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

గర్భిణి స్త్రీలు బాలింతలు పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సర్పంచ్ జరుపుల మోజీ బాలు నాయక్ అన్నారు. పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా గురువారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దతండా బి పంచాయతీలో పౌష్టికాహారం పై గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించారు. అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరితో కలిసి మోజి బాలు నాయక్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్నారులకు పౌష్టికాహారం అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పౌష్టికాహారం అంగన్వాడీ కేంద్రాల్లో అందుబాటులో ఉంటుందని, గర్భిణీ స్త్రీలు మహిళలు పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం కోమల, ఆయా రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు బీజేపీ అనుకూలమో, వ్యతిరేకమో తేల్చాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-పాలకుర్తి

ఎస్సీ వర్గీకరణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుకూలమో, వ్యతిరేకమో ప్రజలకు వివరించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి డిమాండ్ చేశారు. పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండవ రోజుకు చేరాయి. సందర్భంగా యాదగిరి స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు బిజెపి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ పట్ల కాంగ్రెస్ మౌనం వీడాలి, క్షేతస్థాయిలో అభిప్రాయాన్ని వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ సేవా జిల్లా నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు, చెరుపల్లి కుమార్, దండు మల్లయ్య, గదేపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రారంభ సంబరాలు

నవతెలంగాణ-జనగామ

నూతనంగా ఏర్పాటైన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ వేడుకలను జనగామ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మెడికల్ కళాశాల కోసం జనగామ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ ఫలితంగానే జనగామ జిల్లాకు వైద్య కళాశాల మంజూరు అయిందని అందుకు సంతోషంగా స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో జనగామ జిల్లా కేంద్రంలో గురువారం జేఏసీ జనగామ జిల్లా కన్వీనర్ మంగళంపల్లి రాజు అధ్యక్షతన చౌరస్తాలో జాక్ సభ్యులు టపాకాయలు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.ప్రముఖ వైద్యులు రాజమౌళి, జాక్ చైర్మన్ చక్రదారి మాట్లాడుతూగత సంవత్సర కాలంగా ఎన్నో రకాలుగా జాక్ ఉద్యమాలు చేసి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒత్తిడి పెంచామని..తద్వారా వచ్చిన మెడికల్ కాలేజీ విజయంఅన్నారు. మెడికల్ కళాశాలతో పాటుదీనికి అనుబంధ ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసే వరకు జిల్లాజాక్ ఉద్యమాన్ని కినసాగిస్తామని తెలి పారు. జనగామలో జరిగిన ముఖ్యమంత్రి సభను అడ్డుకోవడం అలాగే కాలేజీ కోసం నిరసనలు తెలిపిన ఉద్యమకారులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని విద్యార్థి జేఏసీ కన్వీనర్ పిట్టల సురేష్ డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఈ జిల్లా అధ్యక్షుడు అభి, టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్,బిసి ఐక్య వేదిక కన్వీనర్ ఆసర్ల సుభాష్,జిల్లా జాక్ కన్వీనర్ మంగళపల్లి రాజు, విద్యార్థి జాక్ నాయకులు పిట్టల సురేష్,, సామాజిక వేత్త సాధిక్ ఆలి, కౌశిక్, అబ్బాస్, అరుణ్ జయల, సల్ల మహేష్ (చింటు),సన్నీ పాల్గొన్నారు.

దళితులు కాంగ్రెస్‌కి అండగా ఉండాలి

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు భాస్కర్

నవతెలంగాణ-పాలకుర్తి

దళితుల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని, ప్రతి దళితుడు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి రాజ్యాధికారం కోసం పట్టుదలతో ముందుకు సాగాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తిరుమలగిరిలో పాటు చేసిన ఎస్సీ సెల్ గ్రామ కమిటీ సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ బక్క పుల్లయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కోతి రాజుతో కలిసి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే దళితులకు సంక్షేమ ఫలాలు అందాయని తెలిపారు. అనంతరం ఎస్సీ సెల్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షునిగా గాదరి స్వామి,ఉపాధ్యక్షునిగా గాదరి మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా గాదరి సురేష్, సహాయ కార్యదర్శిగా కన్నార పు వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా గాదరి నర్సెల్లయ్య, గాదరి పరశురాములు, చెరిపల్లి యాకయ్య, సింగపురం శ్రీను, గాదరి ఎల్లయ్యలను ఎన్నుకున్నారని తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో సిరిపురంకు అవార్డు

నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా చేతుల మీదుగా గురువారం గ్రామ సర్పంచ్ మర్రి లక్ష్మి భాస్కర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బోట్ల శంకర్ తీసుకున్నారు. జనగామ జిల్లా నుంచి 2000లోపు జనాభా గల గ్రామాల కేటగిరీలో ప్రథమ స్థానంలో సిరిపురం గ్రామం అవార్డు దక్కింది. ఈ సందర్భంగా వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-పాలకుర్తి

సంతానం కలగలేదని పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన బుధవారం సాయంత్రం మండలంలోని అయ్యంగారిపల్లిలో చోటుచేసుకుంది. గురువారం కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అయ్యంగారిపల్లి గ్రామానికి చెందిన ముస్కు సునీత 24 వివాహం అయి 3 సంవత్సరాలు అయినప్పటికీ సంతానం కలగడం లేదని మనస్థాపానికి గురైందని తెలిపారు. బుధవారం భర్త కుమార్‌తో కలిసి పత్తి చేనుకు మందు కొట్టేందుకు వెళ్లారని, కుమార్ పత్తి చేనుకు మందు కొట్టుచుండగా సునీత పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని తెలిపారు. పురుగుల మందు తాగిన సునీత పత్తి చేనులో కొట్టుమిట్టాడుచుండగా భర్త కుమార్ చికిత్స కోసం జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారని, చికిత్స పొందుతూ సునీత మృతి చెందిందని తెలిపా. మృతురాలి తండ్రి గొటుకుల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు.

సదరం పేరుతో వికలాంగులకు ఇబ్బందులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

సదరం పేరుతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడ్డ సంఘటన బచ్చన్నపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే గురువారం మండల కేంద్రంలోని మీసేవ వద్ద ప్రభుత్వం సదరం క్యాంపులో మీ సేవలో తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిందిగా కోరడంతో మండలంలోని వికలాంగులు గురువారం ఉదయం 6 గంటల నుండి మీసేవ కేంద్రం వద్ద పడిగాపులు పడ్డారు. తీరా మీసేవ కేంద్రం 10 గంటలకు ఓపెన్ చేయడంతో ఒక్కసారిగా మీసేవ నిర్వాహకులకు తమ అప్లికేషన్ తీసుకోమని ఒకరి మీద ఒకరు పడ్డప్పటికిని సైట్ ఓపెన్ కాకపోవడంతో వికలాంగుల నుంచి అప్లికేషన్లు సైట్ ఓపెన్ అయితేనే తీసుకుంటామని నిర్వాహకులు జవాబ్బు ఇవ్వడంతో మండల నుండి గ్రామాల నుండి వచ్చిన వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తీరా సదరం సైట్ 12 గంటలకు ఓపెన్ఐ 10 నిమిషాలు మాత్రమే సైట్ పనిచేయడంతో నాలుగు అప్లికేషన్లు మాత్రమే సబ్మిట్ చేయడంతో వికలాంగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఒకరిద్దరి వికలాంగులు కేంద్రం వద్ద తాగునీటి సౌకర్యం లేక సొమ్మసిల్లిన పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడికి వచ్చిన వికలాంగులు నెలకు ఒకసారి అవకాశం కల్పించే సదరం క్యాంపులో ఒక మీ సేవకు 20వరకైనా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామానికి చెందిన మిడుతపల్లి లచ్చమ్మ గురువారం మరణించారు. వారి పార్థివదేహానికి పూలమాల వేసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి నివాళులర్పించి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతుసమన్వయ అధ్యక్షుడు జున్నుతుల సుధీర్ రెడ్డి, కరోబార్ కృష్ణ, వార్డు మెంబర్ దికొండ రాజు, నల్ల లాజరు, బర్ల అబ్బసాయిలు, బర్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య, నల్ల సత్యపాల్, గోంగళ్ళ వెంకటయ్య, నల్ల స్వామి, బోట్ల చంద్రయ్య, నల్ల మల్లయ్య బత్తిని వీర స్వామి, నర్సింగ శంకర్, నల్ల కుమార్, నర్సింగ శంకరయ్య, నర్సిగ రవి, బోట్ల రాజు, డాక్టర్ శ్రీను గోంగళ్ళ రాజు, తండ్ర భరత్, మిడుతపల్లి నాగరాజు, గ్రామ పంచాయతీ కార్మికుల సిబ్బంది వారు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలో కొన సాగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక రోడ్డులో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను, ఈదులపూసపల్లి రోడ్ విస్తరణ డ్రైనేజి నిర్మాణ పనులు, ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న అభివృద్ధి పనులను, కురవిరోడ్‌లో నూతన కలెక్టర్ కార్యాలయం సమీపంలో జరుగుతున్న నూకల రామచంద్ర రెడ్డి విగ్రహ ఏర్పాటు, సుందరీకరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, డీఈ ఉపేందర్, మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, చిట్యాల జనార్ధన్, గుండా స్వప్న రాజశేఖర్, వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, టీపీవో నవీన్, ఏఈ సురేష్, కిరణ్, శంకర్, దాసరి రావిష్, అంబాల శివకుమార్, జన్ను మహేందర్ ఉన్నారు.

అర్హులైన వారికి గృహలక్ష్మి అందజేయాలి

ఎంపీటీసీ భూక్య లక్ష్మి గణేష్



నవతెలంగాణ-బయ్యారం

మండలంలో అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు గృహలక్ష్మి పథకాలను అమలు చేయాలని రామచంద్రపురం ఎంపీటీసీ భూక్య లక్ష్మి గణేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆమె మాట్లాడుతూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకం ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని కులాలకి అర్హులైన వారికి ఇవ్వాలని, భూమిలేని పేదవారికి ప్రభుత్వమే భూమి ఇచ్చి గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్ల ని ర్మాణం చేపట్టి ఇవ్వాలని కోరారు. అలానే బీసీ బంధు కొరకు దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్న వారిలో అర్హులైన నిరుపేదలని సంబంధిత ప్రభుత్వ అధికారుల చేత గుర్తించి బీసీ బంధు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ సభలో రభస

బలరాం వర్సెస్ మురళి నాయక్ - కార్యకర్తలపై నటరాజన్ ఆగ్రహం

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాదులో ఈ నెల 17న నిర్వహించే సోనియా గాంధీ బీసీ డిక్లరేషన్ సభను విజయవంతం చేయడం కోసం మహబూబాబాద్‌లో గురువారం నిర్వహించిన మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో రభస నెలకొంది. కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికల కమిటీ తరఫున మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జిగా వచ్చిన మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్‌ని ఎదుట మాజీ ఎంపీ బలరాం నాయక్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వర్గీయులు ఘర్షణ పడ్డారు. తుక్కుగూడ సభ విజయవంతం కోసం మహబూబాబాద్‌లో ఆర్థిక గార్డెన్లో కాంగ్రెస్ సన్నాహక సమావేశానికి ఏర్పాటు చేశారు. ఒక నియోజకవర్గ నుంచి పదివేల మందిని తరలించేందుకు వ్యూహ రచన చేశారు. మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలోని మహబూబాబాద్, ములుగు, నర్సంపేట, డోర్నకల్, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గంలో కార్యకర్తలను ఎమ్మెల్యేలను ఇన్చార్జిలను ఆహ్వానించారు. మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్ర రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య, కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, ములుగు ఎమ్మెల్యే సీతక్క, నర్సంపేట ఇన్చార్జి దొంతి మాధవరెడ్డి, డోర్నకల్ నుంచి కాంగ్రెస్ నాయకులు నెహ్రూ, తేజవతి రామచంద్రనాయక్, మాజీ ఎంపీ పోరిక బలరాం నాయక్ వేదిక పైకి ఎక్కారు మరికొంతమంది బలరాం నాయక్ అనుచరులు కూడా వేది కపై కూర్చున్నారు. తొలుత నర్సంపేట ఇన్చార్జి దొంతి మాధవరెడ్డి మాట్లాడుతుండగా మహబూబాబాద్‌కు చెందిన ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న డాక్టర్ భూక్య మురళి నాయక్ అనుచరులు వేదిక వద్దకు వచ్చి ఘర్షణ పడ్డారు. మురళి నాయక్‌ను వేదిక పైకి పిలవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మురళి నాయక్ తో పాటు బలరాం నాయక్ వర్గాల కార్యకర్తల మధ్య తోపులాట ఉద్రిక్తత ఘర్షణ నెలకొంది. దీంతో మీనాక్షి నటరాజన్ మైక్ తీసుకుని ఎంతగా సర్ది చెప్పినప్పటికీ కార్యకర్తలు నాయకులు శాంతించకుండా తమ నాయకులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఉద్రిక్త పరిస్థితికి కారణమయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య పార్లమెంటు పరిధిలోని వివిధ ప్రాంతాల నాయకులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మరిపెడ

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యరంగం అభివృద్ధికి పెద్దపీట వేసిందని, తద్వారా రాష్ట్రంలోని సుమారు ఐదు లక్షల మత్స్యకార కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ రాష్ట్ర, మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో గురువారం జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ అల్లు నాగమణితో కలిసి చేప పిల్లలు చెరువులో వదిలిన అనంతరం అక్కడి మీడియాతో వారు మాట్లాడారు. రాష్ట్రంలో మత్స్య రంగం అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని, మత్స్యకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు జరుపుతున్న పథకాలను సక్రమంగా వినియోగించుకోవడంలో ముందుండాలని మత్స్యశాఖ అధికారి నాగమణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘ చీఫ్ ప్రమోటర్స్ పిట్టల దనంజయ్, పంజా వెంకన్న, సింగాని అశోక్, చిన్నబోయిన ఆంజనేయులు, మరిపెడ మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు భయ్యా ఉపేందర్, ఉగ్గంపల్లి గ్రామ సర్పంచి బీసు మల్లేశం, సాదు రాములు, చిన్నగూడూరు ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గంగర బోయిన శ్రీనివాస్, మరిపెడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ఉపాధ్యక్షులు తమనబోయిన లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్, డైరెక్టర్స్ సుంకర వెంకన్న, మరిపెడ మున్సిపాలిటీ కౌన్సిలర్ బయ్య భిక్షం, మరిపెడ మండలంలోని వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు నిలుకుర్తి సొసైటీ అధ్యక్షులు బాబు, వీరారం అధ్యక్షులు నాగరాజు, కొండ ఉపేందర్, రాంపురం కొండ ఉపేందర్, ఎల్లంపేట అధ్యక్షులు బత్తల లక్ష్మణ్, డైరెక్టర్లు సభ్యులు, శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి, చిక్కాల సతీష్, ఎర్ర వెంకన్న, మధుసూదన్ రెడ్డి, చిట్యాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మడిపెద్ది వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని, సంఘీభావం తెలిపారు. 14 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్ఏ ఉద్యోగులునిరవధిక సమ్మె కొనసాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు గుర్రం శేఖర్, సీఆర్పీలు సంతోష్, నిరంజన్ తదితరులు.

సీతక్కను విమర్శించే స్థాయి నాగజ్యోతికి లేదు

నవతెలంగాణ-కొత్తగూడ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజల మనిషి అయిన ములుగు ఎమ్మెల్యే సీతక్కను విమర్శించే స్థాయి, నైతిక అర్హత బడే నాగజ్యోతికి లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, ఎంపీపీ బానోతు విజయ రూప్ సింగ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా నారాయణరెడ్డిలు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్రంలోని అన్ని కార్యాలయాల చుట్టూ తిరిగి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు అందజేసినా మీ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. ఎంపి గా గెలిచి నాలుగు సంవత్సరాలు కావస్తున్న ఎంపీ కవిత ఒక్కసారి కూడా మండలం వైపు కానీ, మండల అభివృద్ధి వైపు కానీ దృష్టి సారించలేదని విమర్శించారు. రోడ్లు మంజూరై అటవీ శాఖ అభ్యంతరాలతో నిలిచిపోయిన రోడ్ల సమస్యను ఎంపీ కవిత పరిష్కరించలేకపోయిందని, ఇప్పటికైనా బడే నాగజ్యోతి ఎంపీ కవితలు నిలిచిపోయిన రోడ్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. సీతక్క పై ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి పులుసం పుష్పలత, కాంగ్రెస్ పార్టీ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర బోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు వీరనేని వెంకటేశ్వర్లు, కిసాన్ మజ్దూర్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉల్లెంగుల రమేష్, బత్తులపల్లి ఎంపీటీసీ పెనుక వెంకన్న, నాయకులు బోడ ఈర్య, సోముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట జీపీకి రాష్ట్రస్థాయి అవార్డు

నవతెలంగాణ-బయ్యారం

స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా రాష్ట్ర మేజర్ గ్రామ పంచాయతీ అవార్డును మండల పరిధిలోని కొత్తపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇర్ప మమత రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పంచాయతీరాజ్ డైరెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా అందుకున్నారు. గురువారం హైదరాబాదులోని రాజేంద్రనగర్ టీ.ఎస్.ఐ.ఆర్.డి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2022-23 లో భాగంగా మహబూబాబాద్ జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయిలో మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా కొత్తపేట సర్పంచ్ ఇర్ప మమత, సెక్రటరీ ఆలీ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ తాత గణేష్, డి.ఆర్.డి.ఓ సన్యాసయ్య, ఎంపీడీవో చలంతిరావు, ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్.బి.ఎం రవి శ్రావణ్ పాల్గొన్నారు.



కమ్యూనిస్టులే నిజమైన తెలంగాణ సాయుధ పోరాట వారసులు





నవతెలంగాణ-మహబూబాబాద్

కమ్యూనిస్టే నిజమైన తెలంగాణ సాయుధ పోరాట వారసులు అని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. గురువారం కొత్త కలెక్టర్ కార్యాలయం వెనకాల భూ పోరాట వాసుల సమావేశం సీపీఎం పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యూనిస్టులే నిజమైన తెలంగాణ సాయుధ పోరాట వారసులని అన్నారు. ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులు నాయకత్వం వహించారని, 4000 మంది ప్రాణ త్యాగం చేశారని, భూస్వాముల కబంధహస్తాల్లో ఉన్న పది లక్షల ఎకరాల భూమి ఎర్రజెండా నాయకత్వంలో పేదలకు పంచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి నేటి పాలకులకు ఆదర్శం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎలాంటి పాత్ర లేని రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడం కోసం మేము తెలంగాణ సాయుధ పోరాటంలో ఉన్నామని చెప్పుకుంటున్నారని ఎద్దేవ చేశారు, తెలంగాణ సాయుధ పోరాటం అంటేనే ఎర్రజెండా, కమ్యూనిస్టులన్నారు, ఈనెల 16న విఆర్ఎస్ గార్డెన్లో జరిగే తెలంగాణ సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలని కోరారు,. ఈ సమావేశంలో చీపిరి యాకన్న, భానోత్ వెంకన్న, తోట శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి : విజయసారథి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి పిలుపునిచ్చారు. గురువారం సీపీఐ మహబూబాబాద్ పట్టణ కౌన్సిల్ సమావేశం వెలుగు శ్రావణ్ అధ్యక్షతన జరిగింది.. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి మాట్లాడుతూ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో రేపు సెప్టెంబర్ 15న సాయుధపోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని అన్నారు, ఈనెల 17న హైదరాబాద్‌లో సీపీఐ అధ్వర్యంలో జరిగే తెలంగాణ సాయుధ పోరాట సభను జయప్రదం చేయాలని కోరారు. సాయుధ పోరాటానికి బీజేపీ పార్టీకి సంబంధం లేదన్నారు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని కేసీఆర్ అధికారికంగ జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.విజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి, వీర వెల్లి రవి, వెలుగు శ్రావణ్, రవీందర్ కేదాసు రమేష్, వంకాయల పాటీ చిరంజీవి, మహమూద్ పాల్గొన్నారు.

మరిపెడ : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే నిజమైన వారసులని, సీపీఎం ఆర్గనైజర్ బాణాల రాజన్న, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. గురువారం మరిపెడ మండలం తాళ్లఊకల్ గ్రామంలో తెలంగాణ సాయిధ పోరాటాల వారోత్సవాల సందర్భంగా సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం కమ్యూనిస్టు నాయకత్వంలో జరిగిందని ఆ పోరాటానికి వారసులు ఎర్రజెండా బిడ్డలని అన్నారు. ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టులు ఆనాడు బ్రిటిష్ నిజాం దేశముక్‌లకు వ్యతిరేకంగా పోరాడి 4,000 మంది ప్రాణ త్యాగాలు చేసి పది లక్షల ఎకరాల భూములు పంచి దోపిడీ వివక్ష నుండి విముక్తి చేశారన్నారు. ఆనాటి పోరాటంలో ఇసుమంత పాత్రలేని బీజేపీ, దాని అనుబంధ సంఘాలు ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ముస్లిం రాజు పై హిందువులు చేసిన పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సాయిధ పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు పుల్లూరు దేవయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎల్ లచ్చయ్యతప్పెట్ల రమేష్, హుస్సేన్, సిఐటియు నాయకులు మట్ట మురళి, పుల్లూరు శివకృష్ణ, ఇరుగు సోమయ్య,బిచ్చమయ్య,సాయిలు,హుసేను, లక్ష్మయ్య, నగేష్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

గౌరవవేతనం మాకొద్దు - కనీస వేతనం కావాలి...!

4వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మెయ - సీడీపీవో కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు







నవతెలంగాణ-మరిపెడ

గౌరవ వేతనం మాకొద్దు... కనీస వేతనం కావాలి... అంటూ అంగన్వాడీలు నినదించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలో అంగన్వాడీల నిరవధిక సమ్మెలో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి కార్గిల్ సెంటర్ నుండి మహబూబాబాద్ క్రాస్ రోడ్, సీడీపీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీడీపీవో కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు సృష్టించిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు జీవో ఇచ్చేంతవరకు సమ్మెను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల అధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి లక్ష్మి ,కోశాధికారి నీల, చిన్నగుడూరు అధ్యక్షురాలు సులోచన, కార్యదర్శి జ్యోతి, కోశాధికారి వెంకటరత్నం, దంతాలపల్లి అధ్యక్షురాలు రామ, కార్యదర్శి మంగమ్మ, కోశాధికారి మంజుల, నర్సింహులపేట మండల అధ్యక్షురాలు లలిత, కార్యదర్శి సరిత, కోశాధికారి కవిత, సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న, పుష్ప, ఉమా, రేణుక, రాములమ్మ తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ : అంగన్వాడీ ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(సీఐటీయు-ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా గురువారం రోజున మహబూబాబాద్ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీస్ ముట్టడి చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి ఐసిడిఎస్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ సిడిపిఓ డెబరోకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు బి. అజయ్, నల్లా శ్రావణ్, తండా సందీప్ కుమ్మరి కుంట్ల నాగన్న, వాసం దుర్గారావు, అంగన్వాడి యూనియన్ నాయకులు లక్ష్మీనరసమ్మ, మంగ,ఆండాలు, వీరలక్ష్మి, శివకుమారి, పద్మ, అనురాధ, సౌమ్య ,మరియా, రజియా, మహమూద తదితరులు పాల్గొన్నారు.

గార్ల/డోర్నకల్ : అంగన్ వాడి కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని సిఐటియు డోర్నకల్, గార్ల మండలాల కన్వీనర్‌లు దాసరి మల్లేశం, కందునూరి శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారం నాల్గవ రోజుకు చేరుకున్న సందర్భంగా డోర్నకల్ ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ ఆందోళనలో అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ జిల్లా మండల నాయకులు నీలా దేవి, టి.పద్మ, కె.వసంత, విక్టోరియా, సుజాత, భాగ్య లక్ష్మీ, డోర్నకల్, గార్ల మండలాల అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గూడూరు : అంగన్వాడీ యూనియన్ నాయకులను ఐసిడిఎస్ మంత్రి గారే చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలకు భిన్నంగా ప్రకటనలు చేయడం అంగన్వాడీలను మోసగించడమేనని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ విమర్శించారు. అంగన్వాడీల సమ్మె 4వ రోజు సందర్భంగా గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీలు ప్రదర్శనగా వెళ్లి బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించి అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నానబాల పురుషోత్తం, ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతమ్మ రఫీయా, నాయకులు స్వరూప, రజిని, సరస్వతి, పద్మ, సమ్మక్క, పారిజాతం, రామకళ తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : అంగన్వాడీలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలనీ సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ అన్నారు. గురువారం తొర్రూర్‌లో నాలుగో రోజు సమ్మెలో భాగంగా తొర్రూర్ ప్రాజెక్టు కార్యాలయం నుండి పాలకేంద్రం సెంటర్ వంకు మానవహారం చేయడం జరిగింది. అనంతరం ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి ఏసిడిపిఓ ఇందిరకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ నాయకులు బంధు మహేందర్, సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, రవి, దర్గయ్య, యాకన్న సుమన్, అంగన్వాడీ యూనియన్ నాయకులు శైలజ,సుకన్య, మంజుల ఝాన్సీ సరళ లలిత సంధ్యారాణి రాజేశ్వరి, యకలక్ష్మి, రేణుక తొర్రూర్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెద్ద వంగర తొర్రూర్ మండలాల అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అందరూ పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుకులను నొక్కిందుకే తెలంగాణ ప్రభుత్వం కుట్ర

పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతల అప్పగింత

డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఉద్యమాలను కొనసాగిస్తాం.

నవతెలంగాణ- దంతాలపల్లి

అంగన్వాడి కేంద్రాలలో పనిచేసే అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఏండ్ల తరబడి చాలీచాలని జీతాలతో విధులు నిర్వహిస్తూ. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాడివిటీ చెల్లించాలని పలు డిమాండ్లతో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ వెల్ పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు గత మూడు రోజులగా సమ్మె బాట పెట్టారు. సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ టీచర్లు ఆయాల స్థానాల్లో గ్రామ స్వయం సహాయక సంఘాలలో పనిచేసే వివోఏ లు, పంచాయతీ కార్యదర్శుల తో అంగన్వాడీ కేంద్రాలను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలతో మండలంలోని బీర్సేటిగూడెం గ్రామంలో అంగన్వాడి 2 కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి ఆయా, టీచర్ సమ్మెలో పాల్గొనగా ఆ గ్రామ కార్యదర్శి అంగన్వాడీ కేంద్రంలోని స్వాధీనం చేసుకునేందుకు అంగన్వాడికి వేసిన తాలాన్ని ఇనుప రాడ్డుతో పగలగొట్టి అంగన్వాడీలో ఉన్న సామాగ్రిని పంచాయతీ కార్యదర్శి కి అప్పచెప్పారు. అంగన్వాడి ఆయా టీచర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడానికి చేసే సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుందని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, అంగన్వాడీలు విమర్శించారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

కలెక్టర్ ఆదేశాల మేరకే అంగన్వాడి కేంద్రాలను ప్రారంభించాం

ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధ

అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలు బాలింతలు చిన్నపిల్లలకు అంగన్వాడి ద్వారా అందించే పౌష్టిక ఆహారాన్ని సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి కేంద్రాల నుండి పంచాయతీ కార్యదర్శి ల ద్వారా అందించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రాలను గ్రామపంచాయతీ కార్యదర్శులకు గ్రామ ప్రజాప్రతినిధుల సమక్షంలో స్వాధీనం చేసుకొని గ్రామంలోని పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించాం.

గ్రామ గ్రామాన యూనియన్ బ్యాంక్ సేవలు

నవతెలంగాణ-గూడూరు

గ్రామ గ్రామాన ప్రజలకు రైతులకు ప్రతి ఒక్కరికి యూనియన్ బ్యాంక్ సేవలను అందిస్తున్నట్లు గూడూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ బన్సీలాల్ అన్నారు. గురువారం మండలంలోని ఏపూర్, కొల్లాపురం గ్రామాలలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రుణమాఫీపై అవగాహన, వారి యొక్క సందేహాలను నివృత్తి చేశారు.క్రాఫ్ట్ లోన్ ఉన్న ప్రతి రైతు రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు. కొత్త పంట రుణాలను తీసుకొనిసరైన సమయంలో చెల్లించి మళ్లీ అదనపు నగదు తీసుకోవచ్చని అన్నారు. మహిళా సంఘాలు లక్ష రూపాయల నుండి 20 లక్షల వరకు ఒక సంఘానికి మంజూరు చేస్తామని, పోడు వ్యవసాయం పట్టాదారులకు కూడా పంట రుణాలను మంజూరు చేస్తున్నామని చెప్పారు. గ్రామ గ్రామాన యూనియన్ బ్యాంక్ సేవలను అందిస్తున్న బ్యాంకు మేనేజర్ ను ఏపూరి గ్రామ సర్పంచ్ దిలీప్ మౌనికలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ సర్పంచ్ పిన్నింటి సుధాకర్ రావు, ఎంపీటీసీ వెంకన్న, బ్యాంక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ పాలన ను అంతం చేయండి

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

కెసిఆర్ అవినీతి పాలన కుటుంబ పాలనకు ప్రతి ఒక్కరం స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయని పర్యటన కుటుంబ పాలన చమర గీతం పాడాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు, మానుకోట నియోజకవర్గ నాయకులు జాటోత్ హుస్సేన్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని ఎర్రబెల్లి గూడెం తోపాటు రామంజపురం శివారు గ్రామ,తండాలలో ఇంటింటికి హుస్సేన్ నాయక్ పాదయాత్ర రెండవ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కేంద్రంలో బిజెపి చేస్తున్న సంక్షేమ పథకాలకు వివరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసపుతం చేస్తూ మళ్ళీ గెలవాలని లేనిపోని మాటలు చెప్పి ప్రజల మభ్యపెడుతున్నారని అన్నారు పాదయాత్రలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మెరిడి సురేందర్,ఎర్రం రెడ్డి సిద్ధార్థ రెడ్డి, మండల అధ్యక్షుడు చందు రాజు యాదవ్, రత్తిరామ్ తండ ఎంపీటీసీ గుగులోత్ మదన్ లాల్,చీకటి కిరణ్ గౌడ్,జిలకర యాకయ్య, వంగాల రామచంద్ర మాజీ ఎంపిటిసి బొమ్మెర ఎల్లగౌడ్, నాయకులు రాస యాకిరెడ్డి,యుగేందర్ నాయక్,తోట రమేష్,చట్ల సంతోష్,పెరుమాండ్ల సాయి,మహేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

నాటు సారా అమ్మడానికి తరలిస్తున్న వ్యక్తి ని పట్టుకుని కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అంజనా పురం గ్రామానికి చెందిన బానోత్ హేమా అనే వ్యక్తి 10 లీటర్ల నాటు సారా ను తరలించడానికి తీసుక వెళుండగా పట్టుకుని సీజ్ చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.ప్రభుత్వ నిషేధిత నాటు సారా ను తయారు చేసిన, అమ్మిన ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిక

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి రాజేందర్ గురువారం కేటీఆర్ సమక్షంలో, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్ లో చేరిన రాజేందర్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజేందర్ పార్టీలో చేరడానికి సహకరించిన నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, కాకిరాల హరి ప్రసాదరావు లను ఈ సందర్భంగా మంత్రులు అభినందించారు.

కేటీఆర్ ను కలిసిన తొర్రూరు మున్సిపల్ పాలకవర్గం....

మంత్రి కేటీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గురువారం ప్రగతి భవన్‌లో మర్యాదపూర్వకంగా కలసిన తొర్రుర్ మున్సిపాలిటీకి అదనపు నిధులు 2020 ఆగస్టు తరువాత రిజిస్ట్రేషన్ అయిన ప్లాట్స్ కి హౌస్ పర్మిషన్ ఇవ్వడం గురుంచి విన్నవించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఎన్నామనేనీ శ్రీనివాసరావు కౌన్సిలర్స్ నరుకుటి గజనంద్, గుగులోత్ శంకర్, నాయకులు తూర్పాటి రవి, పేర్ల జంప, దరవత్ జై సింగ్, మనిరాజ్, శంకర్, నాగరాజు అనిల్ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండలం లో ని నైనాల గ్రామానికి చెందిన చెడుపాక మాధవి ఇటీవలే మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని సందర్శించి పరమాశించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర మంత్రి,తెలంగాణ కాంగ్రెస్ ఏఐసిసి వ్యవహారాల అమలు కమిటీ చైర్మన్ పోరిక బలరాం నాయక్ పరామర్శించి, ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటానని భరోసాను ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి బాధాకరమని అన్నారు మృతి చెందిన కుటుంబాన్ని అన్ని రంగాలుగా ఆదుకునేందుకు తన వంతు సహకరిస్తానని తెలిపారు మృతి చెందిన కుటుంబానికి ప్రతి ఒక్క అండగా ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదల్ల యాదవ రెడ్డి,మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,%ఐఈబఎ% జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్, మాజీ జెడ్పీటిసి హెచ్.వెంకటేశ్వర్లు,మండల నాయకులు వెంకట్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు జాగిరి యాక సాయిలు శ్రీపాల్ రెడ్డి యాకయ్య యాకయ్య చెడిపాక యాకయ్య పెరుమాండ్ల సాగర్ గౌడ్ తదితరులు ఉన్నారు...

అక్రమంగా భూమి పట్ట పొందిన వారిపై చర్యలేవి...?

నవతెలంగాణ - మరిపెడ

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో అక్రమంగా భూమి పట్టా పొందిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని వెంటనే మా భూమి మాకు ఇవ్వాలని అలవాల శ్రీనివాస్, అలవాల సీతారాములు, అలవాల యాదగిరి, అలవాల శ్రీను లు ప్రభుత్వ అధికారులను కోరారు. గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామంలోని 419 సర్వే నెంబర్లు 3 ఎకరాల 26 గుంటలు భూమి ఉండగా మా తాతల తండ్రులను వాటి నుండి ఉండబడిన భూమి నుండి అలవాల ఉప్పలయ్య అతని కుమారులు అలవాల రవి, అలవాల లింగయ్య, అలవాల కృష్ణ ,అలవాల శ్రీనివాసులు, కలిసి 33 గుంటల భూమిని అదనంగా అక్రమంగా పట్టా చేయించుకున్నారని రైతుబంధు లబ్ధి పొందుతున్నారని అల్వాల సీతారాములు, యాదగిరి ,శ్రీనివాసులు, ఆరోపించారు. మాభూమి మా కావాలని అడిగినందుకు మాపై దౌర్జన్యం చేసి, అక్రమంగా కేసు పెట్టారని తెలిపారు. నిజంగా భూమి వారది అయితే 20 ఏళ్ల నా నుండి భూమి మీదికి ఎందుకు రావడం లేదని వారు ప్రశ్నించారు. పోలీసు డిపార్టుమెంటులో పనిచేస్తున్నామని మమ్ములను బెదిరిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని మాభూసమస్యను పరిష్కరించాలని వారు కోరారు. సివిల్ కేసులో కొంతమంది అధికారులకు సంబంధం లేకున్నా భూ వివాదంలో జోక్యం చేసుకుంటున్నారని చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన చెందారు. వెంటనే పట్టా రద్దుచేసి పరిష్కారం చూపాలన్నారు.

ప్రశ్నించిన దళితులపై కేసులు పెడతారు జాగ్రత్త

కాంగ్రెస్ సీనియర్ నేత జాటోత్ రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

దళిత బంధు పథకం పేరుతో మభ్యపెడుతున్నారు కానీ దళిత బంధు యూనిట్ల డబ్బులు ఇవ్వాలని ప్రశ్నించిన వారిపై కేసులు పెడతారు జాగ్రత్త అని కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి, పీసీసీ సభ్యులు జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూతు కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ దళిత బంధు పేరుతో పిట్టలకు గింజలు చల్లినట్లు చల్లి దళిత సోదరులకు వల వేస్తున్నారని వారి మాయాజాలంలో పడవద్దని కార్యకర్తలకు సూచించారు. అక్టోబర్ లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తే దళిత బంధు పనిచేయదని ఎలక్షన్ తర్వాతే ఇస్తామంటూ మభ్యపెడతారని ఆయన అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. గతంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించినందుకు నియోజకవర్గంలోని అనేకమంది గిరిజనుల పైన కేసుల్లో ఇరికించిన చరిత్ర ఎమ్మెల్యే రెడ్యా నాయక్‌కు ఉందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే డిక్లరేషన్ చెప్పిన హామీలను కచ్చితంగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, సోమ్లాతండా సర్పంచ్ భూక్య కృష్ణ, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు అప్సర్, ఐలుమల్లు, అజ్మీర శ్రీనివాస్ నాయక్, బోర గంగయ్య తదితరులు ఉన్నారు.

సర్పంచ్ శ్రీపతిబాపుకు సన్మానం



నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించిన సర్పంచ్ శ్రీపతిబాపును గురువారం మండల కేంద్రం లోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే స్థానిక పాత్రికేయుడు చీర్లవంచ రమేష్ మిత్రులతో కలసి సన్మానించారు. ప్రజలందరి సహకా రంతోనే జిల్లా ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు సాధించినట్టు సర్పంచ్ శ్రీపతి బాపు తెలిపారు. కలిసికట్టుగా పనిచేస్తే సాధించలేనిదేదీ లేదని ఈ అవార్డు రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నేతలు ఆకుతోట నారాయణ, తడ్కల రమేష్, కూరతోట రాకేష్,పంచాయతీ స్థాయి సంఘం కన్వీనర్ తోట వెంకన్న,వార్డు సభ్యులు కడార్ల శంకర్, పోత రామకష్ణ,వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ తోట సుధాకర్,నాయకులు వీరమల్ల రాజబాపు, అడుప రాజబాపు,కడార్ల రాజేష్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మ హేష్, కండాక్టర్ చంద్రమౌళి,ప్రతీప్ తదితరులు పాల్గొన్నారు.

నీరు నిలువ లేకుండా చూడాలి : డాక్టర్ సుకుమార్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇంటి పరిసరాల్లో వర్షపు నీరు నిలువ లేకుండా చూసుకోవాలని స్థానిక పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి సుకుమార్ అన్నారు. గురువారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 71మందిని పరీక్షించి మందులు అందజేశారు. వారిలో 10మంది జ్వర పీడితులను గుర్తించి చికిత్స అందించినట్లు వైద్యాధికారి తెలిపారు. వర్షపు నీరు నిలువ ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా డెంగ్యూ జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. పలు వీధుల్లో నీటి నిల్వలను గుర్తించి గ్రామస్తులు, సిబ్బంది సహాయంతో తొలగించారు. వర్షాకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ సదానందం, సురేష్ బాబు,పీహెచ్ ఎన్ లక్ష్మి హెల్త్ అసిస్టెంట్లు జంపయ్య, కృష్ణయ్య, ఏఎన్ఎం వెంకట నర్సమ్మ ఆశా కార్యకర్త రజిత, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల వద్దకే వైద్య విద్య : ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ ప్రభుత్వంలో విద్యార్థుల వద్దకే వైద్య విద్య అందుబాటులోకి వచ్చిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గండ్ర రమణారెడ్డి మాట్లాడారు. భూపాలపల్లి దినదినాభివృద్ధి చెందుతూ జిల్లాగా ఏర్పడి నేడు భూపాలపల్లి జిల్లా వైద్య సేవలకు నిలయంగా నిలుస్తున్నదన్నారు. మెడికల్ కళాశాల ప్రారంభంతో చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్య తెలంగాణ వైపు అడుగులు వేస్తున్నదని అన్నారు. జిల్లా లో 100 పడకల ఏరియా హాస్పిటల్‌తో పాటు, మెడికల్ కాలేజీ, ఆయుష్ హాస్పిటల్ తో భూపాలపల్లి మెడికల్ హబ్‌గా మారిందన్నారు. మెడికల్ కళాశాల వల్ల విద్యార్థులకు వైద్య విద్య లో సీట్ల సంఖ్య పెరిగి విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రతి ఒక్కరూ ఇక్కడే వైద్య విద్యను అభ్యసించే అవకాశం వచ్చిందన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ వర్చువల్‌గా 9 మెడికల్ కళాశాలలను ప్రారంభించనున్నారని, ఇందులో భాగంగానే భూపాలపల్లిలో మెడికల్ కళాశాల ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్ర గిరిజన స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హాజరవుతున్నట్టు చెప్పారు. స్థానిక హనుమాన్ టెంపుల్ నుండి మెడికల్ కళాశాల వరకు భారీ ర్యాలీ ఉంటుందని తెలిపారు. జిలా విద్యార్థులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్ధు, వైస్ చైర్మెన్ కొత్త హరిబాబు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ కల్లపు శోభ రఘుపతిరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గురువు రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సాని లక్ష్మీ నరసింహారావు, కౌన్సిలర్లు శిరుప అనిల్, జక్కం రవికుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

కారును ఢీ కొట్టిన బొలెరో వాహనం

ఒకరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారును బొలెరో వాహనం ఢీ కొట్టడంతో ఓ వ్యక్తి మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాదకర సంఘటన ములుగు జిల్లా తాడ్వాయి సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం... ఫర్టిలైజర్ కంపెనీలో విధులు నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాకు చెందిన రాం కుమార్ కారులో హైదరాబాద్ నుంచి ఏటూరునాగారం వస్తున్నాడు. ఈ క్రమంలో తాడ్వాయి సమీపంలోని 163వ జాతీయ రహదారిపై బొలెరో వాహనం కారుకు ఎదురెదురుగా వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో రాంకుమార్(40) అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎస్సై ఓంకార్ యాదవ్ తన బలగాలతో సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ములుగు ఆస్పత్రికి తరలించారు. రాంకుమార్ మృతదేహాన్ని ఏటూర్‌నాగారం సీహెచ్‌సీ మార్చురిలో భద్రపరిచారు. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన సంఘటన మల్హర్‌రావు మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... మండలం పరిధి ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన అజ్మీర శివరాం -పద్మ దంపతుల కుమారుడు శ్రీనివాస్(20) భూపాలపల్లిలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అద్వాలపల్లి లంబాడి తండాలోని బంధువుల ఇంటికి తీజ్ ఉత్సవాల్లో పాల్గొనడానికి వెళ్లాడు. తిరిగి వస్తుండగా నాగులమ్మ టెంపుల్ మూల మలుపు వద్ద మల్లారం రోడ్డు మార్గంలో ఎదురుగా బొగ్గు లోడుతో వస్తున్న లారీని తప్పించబోయి కొయ్యూరు నుంచి తాడిచర్లకు వెళుతున్న బొగ్గు టిప్పర్ వెనుక గొలుసు కడ్డీకి తగిలి బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ఘటనలో శ్రీనివాస్‌ను లారీ కొద్ది దూరం వరకు ఈడ్చుకెళ్లగా శ్రీనివాస్ మృతిచెందినట్టు స్థానికులు తెలిపారు.

రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి : సర్పంచ్



మృతుడి కుటుంబానికి రూ.50లక్షల నష్టపరిహారం చెల్లించాలని సర్పంచ్ జగన్ నాయక్ డిమాండ్ చేశారు. అజ్మీర శ్రీనివాస్ మృతదేహంతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడారు. బొగ్గు లారీలు ఇసుక లారీలు అధిక లోడుతో ప్రయాణిస్తుండడంతో రోడ్డు గుంతలమయమై ప్రమా దాలకు కారణమవుతోందని అన్నారు. మూలమలుపు వద్ద సూచిక బోర్డు లేకపోవడం, ఆర్ అండ్ బీ అధికారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం అవుతు న్నదని ఆరోపించారు. మృతుడి కుటుంబానికి లారీ యజమాన్యం, ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా నాలుగు గంటలుగా నిర్వహించిన నిరసనతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని గిరిజన సంఘాల నాయకులు, సర్పంచులు అజ్మీర ప్రమీల రాజు నాయక్, బానోతు రాజు నాయక్ కోరారు.



సంస్కృతీ, సాంప్రదాయాలు కాపాడుకోవాలి

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

సంస్కృతీ, సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకోవాలని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట శివారు గ్రామం రాంనగర్ తండాలో గురువారం నిర్వహించిన తీజ్ వేడుకల్లో సీతక్క పాల్గొని యువతులతో నృత్యం చేస్తూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, సహకార సంఘం వైస్ చైర్మన్ మర్రి రాజు, సర్పంచ్, జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఎండీ అజ్జు, గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రదీప్,రాజు, రామకష్ణ,వార్డు సభ్యులు బట్టురాములు, వెంకట్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పంటలు బాగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించారు. తొమ్మిది రోజులపాటు నానబెట్టిన గోధుమల బుట్టలను చివరి రోజు చెరువులో నిమజ్జనం చేశారు. తీజ్ ఉత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తామని స్థానిక సర్పంచ్ బానోత్ రాజు నాయక్, తండా పెద్దలు అజ్మీర అక్కిరాంనాయక్ తెలిపారు.



పేద ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు



పేద ప్రజలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి అన్నారు. వాజేడు గ్రామంలో సర్వే నెంబర్ 11లో నిరు పేదలు చేపట్టిన గుడిసెల పోరాటం గురువారం నాలుగో రోజు కొనసాగింది. పోరాట శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. పేదలకు ఇంటి జాగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం గృహ లక్ష్మి ద్వారా రూ.5లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇచ్చి ఇంటినిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించాయని అన్నారు. దీంతో ప్రజల పక్షాన సీపీఐ(ఎం) పోరాడుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు పేదల పక్షాన ఎర్ర జెండా అండగా ఉంటుందని అన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పేదలు ఇంటి జాగా కోసం చేస్తున్న పోరాటంను స్థానిక తాసిల్దార్, ఇతర అధికారులు గుర్తించి ఇంటి స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, ఎండీ దావుద్, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు గుగ్గిళ్ళ దేవయ్య, జెజ్జరీ దామోదర్, ఐచ్చల కష్ణబాబు, గొంది రాజేష్, పూనెం కష్ణబాబు, సౌమ్య,బత్తుల సంతోష్, తోలేం ముత్తయ్య, దుబ్బ లలిత, పాయం కుమారి, ఎట్టి విద్యాసాగర్, చిరంజీవి తదితరలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలకొట్టడం దుర్మార్గమైన చర్య అని ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా అంగన్‌వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు గురువారం సీతక్క మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్‌వాడీ ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. అంగన్వాడీ వర్కర్ పేరును టీచర్స్‌గా మార్చారని, కానీ టీచర్లతో సమానంగా వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గత నెలలో చర్చల్లో అంగీకరించిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ కుదించారని, ఎటువంటి షరతులు లేకుండా మినీ టీచర్స్ మెయిన్ టీచర్స్‌గా గుర్తిస్తామన్న హామీని విస్మరించారన్నారు. అనేక షరతులతో మెయిన్ టీచర్స్‌గా గుర్తుస్తామని సర్క్యులర్ విడుదల చేశారని అన్నారు. వేతనాల పెంపు, పర్మినెంట్, ప్రమాద బీమా, జీతంలో సగం పెన్షన్ ఇవ్వడం వంటి వాటిపై దాట వేత ధోరణి ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు. అంగన్‌వాడీ లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి బాగ్‌వాన్ రెడ్డి, సీఐటీయూ నాయకులు రత్నం రాజేందర్, యూనియన్ అధ్యక్షులు సునిత, సాయిశ్వరి విజయలక్ష్మి, బండి శ్రీనివాస్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రవి, కవ్వం పెల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు..

సమస్యలు పరిష్కరించాలని ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-మహదేవపూర్





తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్లు డిమాండ్ చేశారు. గురువారం మహాదేవపూర్ ఐసీడీఎస్ కార్యాలయం ముట్టడించారు. అనంతం ర్యాలీగా మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహం వరకు వెళ్లి మానవహారం చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కారదర్శి రమేష్, ఐసీడీఎస్ ప్రాజెక్టు జిల్లా అధ్యక్షురాలు సత్యవాణి, ప్రధాన కార్యదర్శి జయప్రద పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 70వేలమంది అంగన్వాడీ ఉద్యోగులు 40ఏండ్లకు పైగా ఐసీడీఎస్‌లో పనిచేస్తూ పేదలకు సేవలందిస్తున్నారన్నారు. అయినా వారికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సౌకర్యాలు కల్పించట్లేదన్నారు. పక్క రాష్ట్రాల్లో అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి సౌకర్యాలు కల్పించట్లేదన్నారు. వెటనే సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఐదు మండలాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులపై వేధింపులు ఆపాలి

మల్హర్‌రావు : తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జేఏసీ పిలుపు మేరకు మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని మల్హర్ మండల అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు గురువారం ముట్టడించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడారు చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులను సమ్మె విరమించాలంటూ వేధిస్తున్నారని ఆరోపించారు. ఇతర డిపార్ట్‌మెంట్ల ఉద్యోగులతో అంగన్‌వాడీ సెంటర్ల తాళాలు పగలగొట్టించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి కనీస వేతనం రూ.26 వేలతోపాటు తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన బిల్లులు చెల్లించాలి

ఈనెల 20 నుంచి సమ్మె బాట..

మిడ్ డే మీల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ పెంచిన బిల్లులను ఈనెల 19 లోపు బిల్లులు చెల్లించకుంటే 20 నుండి సమ్మె బాట పడతామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం సుగుణ మాట్లాడుతూ... అప్పులు తెచ్చి వంటలు వండి పిల్లలకు భోజనాలు పెడుతున్నారని, దీంతో వారు అప్పుల పాలై దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వంట కార్మికుల బిల్లులను ప్రతినెల 5వ తేదీ లోపు చెల్లించాలని అన్నారు. కేరళ ప్రభుత్వం మాదిరిగా రోజుకు రూ.600 తెలంగాణ ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. నిత్యవసర వస్తువులు ఆహార ప్రైవేటు ఏజెన్సులకు ఇవ్వొద్దన్నారు. 9, 10వ తరగతి విద్యార్థుల మెస్ బిల్లులను చెల్లించాలని కోరారు. పెరుగుతున్న వస్తువుల ధరలకు అనుగుణంగా కోడిగుడ్లు, వంట గ్యాస్ ఇతర వస్తువుల ధరల మెనూ చార్జీలను పెంచాలని కోరారు. ప్రభుత్వ వంట సామాగ్రి నిత్యవసర వస్తువులు సరఫరా చేసి హామీ ఇచ్చి నేటికీ పంపిణీ చేయట్లేదని వాపోయారు. వంట కార్మికుల అక్రమ తొలగింపులను నివారించాలని, పెండింగ్ వేతనాలు, బకాయి బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు రమేష్, వంట కార్మికులు వరలక్ష్మి, స్వర్ణలత, మల్లమ్మ, రాజేశ్వరి, భవాని, భాగ్య రజిని, రజిత, సరస్వతి, సుగుణమ్మ, పుష్ప, మరియమ్మ, సరోజన తదితరులు పాల్గొన్నారు.

పేదలకు 'డబుల్' ఇండ్లు అందించేందుకు కృషి

జెడ్పీ చైర్‌పర్సన్ బడె నాగజ్యోతి

నవతెలంగాణ -ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు అందించేందుకు కృషి చేస్తామని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి హామీనిచ్చారు. ములుగు పట్టణంలో అర్హులకు ఇండ్లు ఇవ్వాలని కోరుతూ జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతికి గురువారం ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ... అర్హులైన నిరుపేదలకు తప్పకుండా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముంజల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు పూర్తి చేయడం లేదని అన్నారు. పూర్తైన 35 ఇండ్లు వెంటనే అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని అన్నారు. ములుగు పట్టణానికి కొత్తగా 1000 ఇండ్లు మంజూరు చేయాలని అన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పనులు పూర్తి కావట్లేదని అన్నారు. మంత్రి చందులాల్ ఉన్నప్పుడు ములుగు పట్టణానికి 95 ఇండ్లు మంజూరయ్యాయని, వాటిని ఇంతవరకు పూర్తి చేయలేదని అన్నారు. ఎన్నికలలోపే అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దల లక్ష్మి, ములుగుజు రత్న ఝాన్సీ, విజయ, మున్ని, తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వి వేణుగోపాలచారి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఎన్వి వేణుగోపాలచారి విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. చిట్యాల సబ్ డివిజన్ పరిధి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగ దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు, రైతులు పాల్గొని వారి సమస్యల గురించి వినతులను అందజేశారు. విద్యుత్ వినియోగదారులు సంబంధిత విద్యుత్ సమస్యలపై 43మంది దరఖాస్తు చేసుకోగా 28 దరఖాస్తులను విద్యుత్‌శాఖ డీఈ నాగరాజుకు అందజేశారు. 15 దరఖాస్తులను రిజిస్టర్ చేసి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిజీఆర్ఎఫ్ టెక్నికల్ మెంబర్ కే తిరుమల్‌రావు, సీజీఆర్ఎఫ్ ఫైనాన్స్ మెంబర్ ఆర్ చరణ్‌దాస్, సిజీఆర్ఎస్ ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, విద్యుత్‌శాఖ ఎస్‌సి మల్సూరి నాయక్, డీఈ నాగరాజు, ఏడీఈ శ్రీనివాస్, మొగుళ్లపల్లి, చిట్యాల, టేకుమట్ల ఏఈలు అడ్డగట్ల ప్రమోద్, చంద్రశేఖర్, మణిదీప్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, మొగుళ్ళపల్లి సర్పంచ్‌లు మోటే ధర్మారావు, బొచ్చు సరళ శ్రీనివాస్, గాలి చంద్రమౌళి, పెంతల రాజేందర్ రెడ్డి, కొనుకటి అరవింద్ రెడ్డి, వివిధ గ్రామాల రైతులు, వినియోగదారులు, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చిన హామీలు అమలు చేయాలి

కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి

నవతెలంగాణ- ములుగు

గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కేజీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపిగౌడ్ అన్నారు. గురువారం స్థానిక బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షులు పులి చిన్న నర్సయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ హామీనిచ్చి 11 నెలలు దాటినా పట్టించుకోవట్లేదన్నారు. తక్షణమే సమస్య లు పరిష్కరించకుంటే ఈనెల 22 న ఇందిరా పార్క్ వద్ద 2 లక్షల మంది గీత కార్మికులతో మహా గౌడ గర్జన నిర్వహిస్తామని అన్నారు. ఏజెన్సీ ఏరియాలో రద్దైన గీత సోసైటీలను పునరుద్ధరించాలని అన్నారు. పింఛన్ రూ. 5000 వేలకు పెంచాలని, తాటి, ఈత చెట్ల పెంపకానికి అన్ని సోసైటీలకు 10 ఎకరాల భూమి చొప్పున ఇవ్వాలని కోరారు. గీతబంధుపథకం కింద రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీ లకు రూ.లక్ష పథకం లో గీత కార్మికులను విస్మరించారన్నారు. సమస్య ల పరిష్కారం కోసం సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో గీత కార్మికులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కేజీకేఎస్ నాయకులు ముసనేపల్లి కుమార్ గౌడ్, గౌడ సంఘాల ఐక్య వేదిక నాయకులు కారుపోతుల యాదగిరి గౌడ్,గౌడ సంఘం నాయకులు ముసనేపల్లి శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, తాళ్లపల్లి నరేందర్ గౌడ్,గడ్డం రాజమౌగిలి గౌడ్, శ్రీధర్ గౌడ్ పాలకుర్తి రవీందర్ గౌడ్, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బట్టు మురళి కృష్ణ, జిల్లా యూత్ కన్వీనర్ తోటకూరి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామంలో ఎస్టీ ఎస్ఎంహెచ్ బాయ్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పస్రా గ్రామంలో జిల్లా అధ్యక్షులు గుగులోత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దామెర కిరణ్ మాట్లాడారు. తాడ్వాయి, బయ్యక్కపేట, ఊరటం, ప్రాజెక్ట్ నగర్ ప్రాంత విద్యార్థులతోపాటు, గోవిందరావుపేట జూనియర్ కళాశాల, పస్రా కళాశాల విద్యార్థులకు హాస్టల్ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు అటకెక్కిందన్నారు. విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి జిల్లా కమిటీ సభ్యులు బైరస్, స్వామి, శివ, రవితేజ, బాలు, యోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, డీఎంహెచ్‌ఓకు సమ్మె నోటీస్ అందజేత



నవతెలంగాణ - ములుగు

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పారితోషికాల పద్ధతి రద్దు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వెంకన్న, డీఎంహెచ్‌ఓ అల్లెం అప్పయ్యకు సెప్టెంబర్ 25 నుండి సమ్మె లోకి వెళ్తున్నామని సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఇస్తున్నట్టుగా తెలంగాణ రాష్ట్రంలో ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. పెండింగ్ టీబీ, లెప్రసీ సర్వే, దోమతెరలు పంపిణీ డబ్బులు ఇవ్వాలని , అదనపు పనులకు అదనపు పారితోషికాలు చెల్లించాలని అన్నారు. 32రకాల రిజిస్టర్‌లను ప్రభుత్వమే ప్రింట్ చేసి ఇవ్వాలని, ఐదేండ్ల పెండింగ్ యూనిఫార్మ్ పంపిణీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవిగౌడ్, ఆశావర్కర్లు ఆర్ నీలాదేవి, ప్రభావతి, సరిత, మాధవి, రజిత, రమాదేవి, శ్రావ్య, సంధ్య, సుజాత, అనిత పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

వైద్యం కోసం మారుమూల ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. గురువారం జిల్లాలోని 100 పడకల హాస్పిటల్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. జబ్బును బట్టి పేరు నమోదు చేసి సంభందిత వైద్యునికి సిఫారసు చేసేలా చర్యలు తీసుకోవాలని, రోగికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. అనంతరం వైద్యుల తో సమీక్షా నిర్వహించారు. మారు మూల ప్రాంత ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. 100 శాతం ప్రసవాలు ప్రభుత్వ హాస్పిటల్‌లో జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే వైద్యులు ఉండేందుకు తగు మౌళిక సదుపాయాలను సమకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డి శ్రీరామ్, హాస్పిటల్ డిసిహెచ్ నవీన్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ శ్రీపతిబాపుకు గ్రామీణ వైద్యుల సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛ భారత్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పుర స్కారం అందుకున్న సర్పంచ్ శ్రీపతిబాపు, గ్రామ కార్యదర్శి సమ్మయ్య ను గ్రామీణ వైద్యులు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో డా"అయూబోద్దిన్, ఇంతియాజ్ ఖాన్, అబీబ్, సతీష్, శ్రీదేవి, మెడికల్ స్టోర్స్ కారెంగుల శ్రీధర్ రావు ఉన్నారు.



17న కాంగ్రెస్ విజయభేరి సభ

జయప్రదం చేయాలి : మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ సీమాంధ్ర నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గక, అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన సోనియాగాంధీ ఈనెల 17న తుక్కుగూడలో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభ, సన్నాహక సమాశాన్ని విజయవతం చేయాలని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిఫెస్టో చైర్మెన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశించిన యువత బీఆర్ఎస్ పాలనలో మోసానికే గురయ్యారే తప్పా ఒక్కరికి ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. విజయభేరి సభకు సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరవుతున్నారని, సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, పార్టీ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి దండు రమేష్, మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, వొన్న తిరుపతిరావు, నాయకులు కేశారపు చెంద్రయ్య, పుప్పాల రాజు, సింగనవేన గంగయ్య యాదవ్ పాల్గొన్నారు.



గురుకులం విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ - కాటారం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో కాటారం ఎస్టీ గురుకులం అప్‌గ్రేడ్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వ్యక్తి గత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పలువురి నుంచి రక్త నమూనాలు సేకరించారు. అనంతరం కళాశాలలోని వంటశాలను, బాత్‌రూమ్‌లను, డైనింగ్ హాలును పరిశీలించారు. డాక్టర్ మంతెన మౌనిక, డాక్టర్ గీత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏఎన్ఎం శ్యామల ఆశ కార్యకర్తలురాజశ్వరి, స్వరూప, రాణి పాల్గొన్నారు.



ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని మజీద్‌పల్లి దుబ్బగూడెంకు చెందిన గోరె పోషక్క ఇల్లు బుధవారం రాత్రి కురిసిన వర్షానికి కూలి పోయింది. గ్రామంలోని కొందరు యువత ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్‌కు విషయం చెప్పారు. స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ గురువారం బాధిత కుటుంబానికి రూ.2000 ఆర్థిక సాయంతోపాటు, రైస్ బ్యాగ్ అందజేశారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్, యూత్ యూత్ ఇన్‌చార్జి చింత కింది రాజు, నేనల రాకేష్, కాళేశ్వరం ఉపసర్పంచ్ అరుట్ల పవన్, లేతకారి ఆనంద్, బడికల మహేందర్, నిట్టూరి దేవేందర్, గోరే నగేష్, బద్ది ముక్తేశ్వర్, షేక్ హైదర్, తది ఇతరలు పాల్గొన్నారు.



కేటీపీపీ ఆర్టిజన్ కార్మికుడికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఆర్టిజన్ కార్మికునిగా పనిచేస్తున్న ఊరుగొండ సమ్మయ్యకు రెండు కిడ్నీలు చెడిపోయి బాధపడుతున్నాడు. బాధిత కుటుంబానికి గురువారం కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం సివిల్ విభాగం నుండి రూ.లక్ష 25 వేల రూపాయలు మహిళా ఇంజనీర్లు ఉద్యోగులు ఆర్టిజన్ కార్మికులందరూ కలిసి ఒక లక్ష 18 వేల రూపాయలు అందించారు. సమ్మయ్య అర్టిజన్ గ్రేడ్-3 సివిల్ విభాగం పవర్ హౌస్ డివిజన్‌లో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో రెండు కిడ్నీలు చెడిపోయి డయాలసిస్‌తో బాధపడుతుండగా తోటి కార్మికులు ఇంజనీర్లు ఉద్యోగులు కలిసి రూ.2లక్షల43వేలు అందించారు.

నవరాత్రి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి

గణపురం ఎస్ఐ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

మండల పరిధిలో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు అనుమతులు తీసుకొని పోలీసులకు సహకరించాలని గణపురం ఎస్సై మచ్చా సాంబమూర్తి కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు ఆర్గనైజర్ పేరుతో పాటు, ఫోన్ నెంబర్, గణేష్ విగ్రహాల ఎత్తు, నిమజ్జనం చేసే తేదీ, స్థలంను ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

పనులు పూర్తికాక ప్రజల ఇక్కట్లు !

మధ్యలోనే వదిలేసి గుత్తేదారు...

నవతెలంగాణ-గోవిందరావుపేట


మండలంలోని రంగాపురం రహదారి పూర్తిగా రాళ్లమయమైంది. గతంలో కురిసిన భారీ వర్షాలకు రహదారి ఎక్కడికక్కడకు ధ్వంసం కాగా మరమ్మత్తుల కోసం కొత్తగా గుత్తేదారు రహదారి నిర్మాణం ప్రారంభించి పూర్తి చేయకుండానే వదిలేశారు. గ్రామస్తులు అడిగితే గుత్తేదారు నుండి ఎలాంటి సమాధానం లేదని అధికారులను అడిగితే తీసివేసినట్టుగా మాట్లాడుతున్నారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులతోపాటు, రహదారిగుండా రాకపోకలు సాగించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల బస్సు, 108 అంబులెన్స్ రావాలన్నా సమస్యలు తలెత్తున్నాయి. పలుమార్లు ప్రమాదాల బారీన పడి గాయాలపాలైనట్టు వాహనదారులు వాపోతున్నారు. రంగాపురం రోడ్డు అంటేనే ఇతర గ్రామాల ప్రజలు జంకుతున్న పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులను సమాచారం అడిగిన ఇవ్వడం లేదని గుత్తేదారును పనులకు పురమాయించాల్సిన బాధ్యత లేదన్నట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తునానరు. గుత్తేదారులను అడిగితే మీకు చేతనైంది చేసుకోమంటున్నారని వాపోతున్నారు.

రహదారి పనులు పూర్తి చేయాలి



సంబంధిత గుత్తేదారు, అధికారులు స్పందించి రంగాపురం రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలి. బీటీ గానీ, మొరం గాని పోసి లెవెల్ చేపిస్తే రంగాపూర్ గ్రామస్తుల కష్టాలు తీరుతాయి. ఆ దిశగా పాలకులు చర్యలు తీసుకోవాలి.

- భూక్య తిరుపతి, రంగాపూర్ గ్రామస్తుడు



కాంగ్రెస్ పార్టీలో చేరికలు.. ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు



ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ములుగు పట్టణ కేంద్రానికి చెందిన రేసోజు అభినయ్ ముత్తోజు మను, బాలాజీ హేమంత్, పొన్నాల సాగర్ కట్ల వంశీ, సాదు రాకేష్, పోతిరెడ్డి శ్రీనివాస్, నితిన్ మల్లికార్జున్‌తోపాటు 20మంది యువకులు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే సీతక్క గురువారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందన్నారు మరోసారి సీఎం కేసీఆర్‌ను నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ ఉద్యోగాలు ఊడగొడితేనే తెలంగాణ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇల్లు కట్టుకునే పేదలకు ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షల సాయంతోపాటు ఆరోగ్య శ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, 500 రూపాయాలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ 108 అంబులెన్స్, అభయ హస్తం, ఆరోగ్య శ్రీ, జలయజ్ఞం , పోడు భూములకు హక్కు పత్రాలు కల్పించింది కాంగ్రెస్ అన్నారు. సంక్షేమ పథకాలు నెరవేర్చాలంటే కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు. వచ్చేది ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి కూనురు అశోక్ గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్, మైనార్టీ సెల్ నాయకులు శర్ఫొద్దిన్, కర్ని రతన్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మన్య సీమ రాష్ట్ర సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్

నాలి పెంటమ్మ మృతి



హాజరైన ప్రముఖులు

నవతెలంగాణ- తాద్వాయి

మండలంలోని పంబాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు, మన్య సీమ రాష్ట్ర సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్, తెలంగాణ జాగతి ములుగు నియోజకవర్గ మాజీ కన్వీనర్ నాలి పెంటమ్మ గురువారం రాత్రి మృతిచెందారు. ఆమె మృతదేహానికి పలువురు ప్రముఖులు హాజరై పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం పెంటమ్మ భర్త బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్‌ను ఓదార్చారు. మన్య సీమ రాష్ట్ర సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నాలి పెంటమ్మ అంత్యక్రియలు సొంత గ్రామమైన పంభాపూర్‌లో గురువారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. పంభాపూర్, దాని పరిసర గ్రామాల ప్రజలు, బంధువులు తండోపతాండలుగా కదిలి వచ్చారు. గ్రామం మొత్తం శోకసముద్రంలో మునిగిపోయింది. ప్రముఖులు తెలంగాణ స్టేట్ పవర్ ఇంజినీరింగ్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ములుగు డివిజనల్ ఇంజనీర్ పులుసుం నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి, సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా మహిళా అధ్యక్షురాలు, ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్‌కు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థి మడే పూర్ణిమ, వికారాబాద్ జిల్లా తాండూర్ డిఈ ఎట్టి వెంకన్న, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఎట్టి పాపారావు, జీసిసి డైరెక్టర్ పురుషం పురుషోత్తం, సర్పంచ్‌లు ఎల్లబోయిన జానకి, మంకిడి నరసింహస్వామి, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ నాలి కన్నయ్య, మాజీ సర్పంచ్ ముజఫర్ హుస్సేన్, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ డైరెక్టర్ గడ్డం సత్యం, శివాలయం కమిటీ చైర్మన్ నాలి రవి, నాయకులు కల్తి నారాయణ, మూతి రామారావు,అర్రెం కష్ణ, పాయం కన్నయ్య, ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, తుడుం దెబ్బ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ శైలజకు అవార్డు

నవతెలంగాణ- ములుగు



రాష్ట్రస్థాయి స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ అవార్డులు -2023 పురస్కరించుకొని ములుగు మండలంలోని మహమ్మద్ గౌస్ పల్లి గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ ఆరవ స్థానంలో అవార్డు కైవసం చేసుకుంది. ఈ అవార్డును రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గురువారం సర్పంచ్ గోల్కొండ శైలజ సురేష్ పంచాయతీ కార్యదర్శి, ఎండి ఉస్మాన్‌లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి సీఈఓ ప్రసూన రాణి, డిఆర్డిఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, ఎంపీడీవో ఇక్బాల్ హుస్సేన్ , ఎస్బిఎం ఐఈసి షారుమునిసా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి ఉత్తమ జీపీగా సూరారం

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో సూరారం గ్రామానికి జిల్లాస్థాయి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు లభించింది. 2022-2023 సంవత్సరానికి గాను స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పురస్కారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. గ్రామ కార్యదర్శి అంజలికి కూడా అవార్డు దక్కింది. జిల్లా స్థాయి ఉత్తమజీపీ అవార్డు దక్కించుకోవడం పట్ల సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీవో ప్రసాద్, జిల్లా అధికారులు తదతరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ పీపీగా మొట్లపల్లి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



మండలంలోని మొట్లపల్లి గ్రామం రాష్ట్రస్థాయి ఉత్తమ జీపీగా అవార్డును అందుకున్నట్లు సర్పంచ్ పద్మ వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు,రాష్ట్ర ముఖ్య కార్య నిర్వాహణ అధికారి సందీప్ కుమార్ సుల్తానియా చేతుల మీదుగా స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ -2023 అవార్డు అందుకున్నట్లు సర్పంచ్ పద్మ వెంకట్ రెడ్డి, కార్యదర్శి సుజాత తెలిపారు. రాష్ట్ర స్థాయిలో అవార్డు లభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ హనుమంతరావు, డీఆర్డీఓ పురుషోత్తం, జెడ్పీ సీఈఓ విజయ లక్ష్మీ, స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లా సమన్వయ కర్తలు వెంకటేష్, భాస్కర్, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంపీఓ వీరస్వామి, ఏపీఓ రాము, తదితరులు పాల్గొన్నారు.



ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలో ఎస్సీ ఎస్ఎంహెచ్ హాస్టల్ లేక పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎస్ఎంహెచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఎమ్మెల్యే సీతక్క వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలు వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం తాడ్వాయి మండలాల నుంచి వచ్చే విద్యార్థులకు హాస్టల్ వసతి లేక అర్థాంతరంగా చదువులు ఆపేస్తున్నారని అన్నారు. గతంలో ప్రభుత్వ అధికారులకు పలు మార్లు వినతి పత్రాలు అందజేసినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్ఎంఎచ్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బైరేస్, స్వామి, రవితేజ, రాజేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లలో అక్రమాలు జరగకుండా చూడాలి : డీటీఎఫ్

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లలో అక్రమాలు జరగకుండా పారదర్శకంగా చేపట్టాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పి రమణారెడ్డి అన్నారు గురువారం మండలం లోని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ గణపురం మండలశాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ నడవాలని, ఇది ఆన్లైన్లో నడుస్తున్నందున ఉపాధ్యాయులు గందరగోళానికి గురికాకుండా ఎప్పటికప్పుడు సమాధానాలు ఇవ్వాలని కోరారు. జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు లేరనే సాకుతో ఆ పాఠశాల పోస్టులను రద్దు చేయొద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఉపాధ్యాయులు సరిగా లేరని కారణంతో చాలామంది పిల్లలు ప్రైవేట్ బాట పట్టారని అన్నారు. ఒక్క పోస్టు రద్దు చేసినా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, గణపురం, రేగొండ మండలాల జోన్ బాధ్యులు ఎస్ వీరన్న మండల అధ్యక్షులు రాంబాబు, జిల్లా కౌన్సిలర్ తిరుపతితోపాటు సీనియర్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలం లోని జంగాల పల్లి గ్రామానికి చెందిన మూషిన పెల్లి రవి, నాగెల్లి బుచ్చమ్మచింతల నిర్మల,పెండ్యాల రాజనర్సు ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరాజుల స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం అల్లం లేని బాబురావు అరుణ దంపతులు పూజ కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలయ్య పూజారి సాయి తేజ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బాబురావు దంపతులను పలువురు అభినందించారు.

మొగిలి మృతి బాధాకరం : సాయికుమార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇమ్మడి మొగిలి మృతి బాధాకరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సురపనేని సాయికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రానికి చెందిన ఇమ్మడి మొగిలి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న సాయికుమార్ మొగిలి భౌతికకాయంపై పూలమాలేసి నివాళి అర్పించారు. మొగిలి కుటుంబానికి తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయనవెంట గ్రామ కమిటీ అధ్యక్షులు అకినేపల్లి రమేష్, సీనియర్ నాయకులు జాలిపర్తి రామారావు, డొంకా వెంకన్న, ఎండీ ఫక్రుద్దీన్, తుమ్మల శివ, మునగాల వెంకన్న, అబ్బాస్ తదితరులు ఉన్నారు.

ఈనెల 17న జాతీయ జెండా ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈనెల 17న తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, జయశంకర్ భూపాలపల్లి లో ఆదివారం ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ముఖ్యఅతిథి రైతు సమన్వయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది , ప్రజలు పాల్గొననున్నారని పేర్కన్నారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని బొమ్మాపూర్ గ్రామానికి చెందిన గొనె లక్ష్మీకి కడుపు నొప్పితో బాధపడుతుండగా హనుమకొండలో చక్రవర్తి హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించినందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు బాధిత కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

కిషన్‌రెడ్డి అరెస్ట్‌ను నిరసిస్తూ ధర్నా

నవతెలంగాణ- ములుగు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి అక్రమ అరెస్టులకు నిరసనగా ములుగు జిల్లా కేంద్రంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని 24 గంటల ఉపవాస దీక్ష చేపట్టగా కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కేసీఆర్ మోసం చేస్తున్నాడని అన్నారు. నోటిఫికేషన్లు వేయకుండా ఇచ్చిన నోటిఫికేషన్లు సరైన సమయంలో రిలీజ్ చేయకుండా నిరుద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. బీజేపీ చేపట్టిన దీక్షను భగ్నం చేస్తూ హౌస్ అరెస్ట్ చేయడం దారుణం అన్నారు. ములుగు అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం జిల్లా ఉపాధ్యక్షులు భూక్య జవహర్లాల్ జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి జిల్లా కార్యాలయ కార్యదర్శి చల్లూరి మహేందర్ జిల్లా ప్రచార కార్యదర్శి దొంతి రెడ్డి రవి రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోరిక ఉత్తమ్ కుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి 24 గంటల దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారిపై బీజేపీ మండల అధ్యక్షులు మద్దినేని తేజ రాజు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ రాజు మాట్లాడుతూ కిషన్ రెడ్డి దీక్ష చేస్తున్న సమయంలో పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. నాయకులు ఏనుగు రవీందర్ రెడ్డి ,కర్ర సాంబశివారెడ్డి ,రుద్రారం సురేష్, మెరుగు సత్యనారాయణ చౌగాని స్వప్న, చందజ్యోతి ,అంత్ రెడ్డి రమాదేవి, అజ్మీర్ ఆ లలిత, వలపదాసు రవిశంకర్, బైరి మహిపాల్ రెడ్డి, ఏదునూరి రమేష్, అజ్మీరా వినోద్ బూరుగుల చంద్ర మొగిలి, శ్యామల తదితరులు పాల్గొన్నారు

కిషన్‌రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికం : బీజేపీ

నవతెలంగాణ- కాటారం

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని, కాటారం బీజేపీ నేతలు అన్నారు. గురువారం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి మాట్లాడారు. వారు మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్‌ను ఎండగడుతున్నందుకే అక్రమ అరెస్టులు చేపిస్తున్నారని ఆరోపించారు. రాబోయే కాలంలో మంథనిలో బీజేపీ నాయకులు చంద్రుపట్ల సునిల్ రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకు సరైన సంక్షేమ పతకాలను అందిస్తూ వారికి తోడుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, పూసాల రాజేంద్రప్రసాద్, కాటారం మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జిల్లెల్ల శ్రీశైలం, కాటారం మండల కార్యదర్శి బొంతల రవీందర్, యువ మోర్చా అధ్యక్షుడు జాడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శుక్రవారం || సెప్టెంబర్ 15, 2023 || www.navatelangana.com

ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకి చెందిన యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి,అంకుస్,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె శ్రీనాథ్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు రేపల్లె రంగనాథ్ తండ్రి మాజీ కార్పొరేటర్ రేపల్లె శ్రీనాథ్‌అనారోగ్యంతో బాలసముద్రంలోని చక్రవర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యం లో గురువారం యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పూల్లూరి దిలీప్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బొక్కల ప్రమోద్ లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పర్వతగిరి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నేరటి ప్రశాంత్, పంతంగి దేవేందర్,వర్ధన్నపేట నియోజకవర్గం కార్యదర్శి నరేష్, మండల యూత్ నాయకులు సురేందర్, పిట్టల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఐడి కార్డులు ప్రదానం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని ధర్మారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-1990 పదవ తరగతి విద్యార్థులు తమ స్వంత డబ్బులతోటి పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 450 మంది విద్యార్థులకు అలాగే 30 మంది ఉపాధ్యాయులకు ఐడి కార్డు లను అందచేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, ఎస్ఎంసి సభ్యులు కొక్కొండ శ్రీకాంత్, ఉపాధ్యాయులు ఇమ్మా నుయేల్, పూర్వ విద్యార్థులు సునీల్, సంజీవ, సదానందం, ప్రభాకర్, బాబురావు, యాకలక్ష్మి, ప్రమీల, సరస్వతి, జమున, సాంబయ్య క్లైమేట్, ద్రాక్ష తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మాదం పైడి, గట్టయ్య ల తల్లి సమ్మక్క ప్రమాదవశాత్తు బుధవారం రాత్రి మరణించింది. గురువారం బాధిత కుటుంబాన్ని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సందర్శించి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలో సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, దూలం నాగరాజు, పెద్దిరెడ్డి వేణు, సురేంద్ర చారి, రగోతంరెడ్డి, శ్రీను, రమేష్, కొమురయ్య, రాజు, సదయ్య పాల్గొన్నారు.

కామ్రేడ్ భూమయ్య కుటుంబానికి పరామర్శ ....

మండలంలోని నేరేడుపల్లె గ్రామానికి చెందిన ఎంసిపిఐ (యు) రాష్ట్ర కమిటీ సభ్యుడు పరికరాల భూమయ్య గుండెపోటుతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. గురువారం బాధిత కుటుంబాన్ని మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట ఉప సర్పంచులు దైనంపల్లి సుమన్, కటకం రాజకుమార్, నాయకులు జనగాని సత్యనారాయణ, బేరుగు రాకేష్, కమలాకర్ పాల్గొన్నారు.

ఎయిడెడ్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి
టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి


నవతెలంగాణ-కాజీపేట

అపరిష్కృతంగా ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జాక్ కన్వీనర్ ఎంఎకె.తన్వీర్ ఆధ్వర్యంలో కాజీపేట దర్గాలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్ల సమస్యలు పరిష్కారానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తన్వీర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఎయిడెడ్ టీచర్స్ 2500 మంది ఉన్నారని, అంతంత మాత్రంగా ఉన్న పాఠశాలలకు ఇంగ్లీష్ మీడియం పర్మిషన్ లేని కారణంగా క్రమంగా విద్యార్థుల సంఖ్య తగ్గుతూ,నూతన నియామకాలు లేక ఉపాధ్యాయుల సంఖ్య తగ్గుతూ వస్తుడడంతో బడ్జెట్ కంట్రోల్ వల్ల సకాలంలో జీతాలు అందక ఖజానా అధికారుల వివిధ సంఘ నాయకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులకు గురి అవుతున్నామని,ఆరోగ్య భద్రత, హెల్త్ కార్డు, ఆరోగ్య శ్రీ సదుపాయం లేదనీ,ఆకస్మికంగా జబ్బున పడితే లక్షల బిల్లు చెల్లిస్తూ ఆర్థికంగా చితికి పోతున్నాం, అనారోగ్య కారణాల వల్ల మరణించినచో వారి పిల్లలకు కారుణ్య నియామకాలు చేయడం లేదు, వేతనాలను 010 పద్దు ద్వారా అందిస్తూ,ప్రభుత్వంలో విలీనం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్, ఎయిడెడ్ జాక్ సలహాదారు వి.సోమేశ్వర రావు, సభ్యులు రమేష్, శ్రీలత,రమాదేవి,బాలచౌరి ఇస్లామీయ హైస్కూల్ ప్రిన్సిపల్ నజ్మొద్దిన్, ఉమ్మడి జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి అశోక్, కిలా వరంగల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూర్ణ చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేదీప్యమైన ... నా తెలంగాణ

నిజాం నిరంకుశత్వానికి తల్లడిల్లిన నాతెలంగాణ!
రజాకార్ల దాష్టికాలు రాక్షసంగా రాజ్యమేలినా...
ఖాసీంరజ్వీ కంటబడిన
స్త్రీని వివస్త్రను చేసి పైశాచికానందం పొందినా...
పోలీస్ పటేల్ ప్రతాపానికి పల్లెలన్నీ విలవిల లాడినా....
పెత్తందారులు నిజాము గులాంగిరులై నిలువెల్లా దోచినా...
భూస్వాములు బలిసి ప్రజలను బానిసలుగా చేసినా....
వెట్టిచాకిరి ఎట్టి చేసుకొని కనీసం కాలే కడుపు నింపని దౌర్భాగ్య పరిస్థితి అయినా....ఐనా...తెలంగాణా.. పోరాట పటిమగలిగిన గడ్డ!
కారపునీళ్లను నిజాం మిలిటరీ కళ్లల్లో చల్లి పోరాడిన వీర నారీమణుల గడ్డ నా తెలంగాణ! చాకలిఐలమ్మ కొడవలెత్తి ధీటుగా బదులిచ్చి, చరిత్రలో చెరగని ముద్రవేసి ధైర్యాన్ని నింపిన నాతెలంగాణ..! రజాకార్ల దురాగతాలకు తనువు చాలించిన ఎందరో ధీరయోధుల వీరమాతలను శోకసముద్రంలో నింపినా...
లక్ష్యాన్ని ముద్దాడిన నాతెలంగాణ ! "నిజాము అంతమే
నా పంతం" అని బాంబు విసిరిన అభినవ భగత్ సింగ్ నారాయణరావు పుట్టిన వీరభూమి నా తెలంగాణ!
గోండులైన గిరిజనులను విముక్తి పోరాటానికై
జల్‌జంగిల్-జమీన్ అని ప్రాణాలర్పించిన
కొమురంభీం పౌరుషానికి ప్రతీక నా తెలంగాణ!
నిజాము ధురంహంకారం రజాకార్ల రాక్షసత్వానికి పిట్టల్లా రాలిపోయిన
వేలమంది తల్లుల గుండెకోతకు గాయమైన ....
నిలిచి గెలిచిన నా తెలంగాణ!
బైరాన్ పల్లిలో బరిబాత బతుకమ్మ ఆడించిన.. నరహంతకుడు
కాసింరజ్వీతో కదనమాడి ఓడించిన నా తెలంగాణ!
నరరూప రాక్షసుల్లా 92మందిని బైరాన్ పల్లిలో ఊచకోత కోసి
పాడుబడ్డ బావిలో సమాధి చేసినా ... రక్తమోడి నిలిచి గెలిచిన
నా తెలంగాణ! బ్రాహ్మణులను చింతచెట్టుకి తలకిందులుగా వేలాడదీసి క్రింద మంటపెట్టి చిత్రహింసలు పెట్టిన రాక్షస కత్యాలకు వెరవని
నా తెలంగాణ! రజాకార్ల సామూహిక దాడిలో
అభిమన్యునిలా పోరాడి అమరుడైన బత్తిని మొగిలయ్యగౌడ్
గర్జించిననేల ....నా తెలంగాణ!
రజాకార్ల రక్తదాహానికి తెలంగాణ తల్లి శోకసముద్రమైనప్పటికీ
రణఘోషల గర్జనల ధ్వనులనందించిన
నా తెలంగాణ! బిక్కచిక్కిన ప్రాణాలు
బిక్కుబిక్కుమంటూ రజాకారుల దమనకాండకు బలైనా..
పౌరుషం కల్గిన జిగిబిగి నా తెలంగాణ!
పాలుపోసిన పాముల కాసింరజ్వీ,నిజామురాజుకే కాటేసేలా తిరగబడ్డాడు!
దినదిన గండం-నూరేళ్ల ఆయుస్సులా కట్టుబట్టలతో దుర్భరజీవితం గడిపినా.. దివ్యచరిత్రను తిరగవ్రాసిన నాతెలంగాణ!
అట్టడుగు ప్రజలు అర్ధాకలితో నకనకలాడుతూ అధికారులకు సవారిలా మారినా అమానుష జంతువులైన నిజాంలను పరిగెత్తించిన
నా తెలంగాణ! నిమ్నవర్గాల ప్రజలు పుట్టిందే నిజామురాజులకు సేవలుచేయడానికి అన్నట్లు, బాంచన్ దొర అన్నా...
చివరికి దంచి తరిమిన నా తెలంగాణ!
"ఓ నిజాము పిశాచమా! కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని" అంటూ గర్జిస్తూ కవుల కలాలను పదునులెత్తించిన
నా తెలంగాణ!



- దేశిని శ్రీధర్ గౌడ్
ఎంఏ, ఎం.ఈడి,
ప్రిన్సిపాల్
ఎస్ఆర్ జూనియర్ కళాశాల
నయీం నగర్, హనుమకొండ
9849818284

జాతీయ ఉద్యమంలో హిందీభాష కీలకపాత్ర : కేయూ వీసీ రమేష్



నవతెలంగాణ-సుబేదారి

భారత జాతీయ ఉద్యమానికి హిందీ భాష ఎంతగానో దోహదం చేసిందని, భారతీయ భాషల్లో అత్యధిక భాగం మాట్లాడే భాషల్లో హిందీ ఒకటని భాష దేశ సమైక్యతకు సమగ్రతకు తోడ్పడే విధంగా ఉండాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. గురువారం జాతీయ హిందీ దినోత్సవం ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల హిందీవిభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య రమేష్ మాట్లాడుతూ హిందీ భాషా దినోత్సవాన్ని ప్రతీ సంవత్సరం సెప్టెంబరు 14న జరుపుకుంటారన్నారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారన్నారు. భాషనుపరిరక్షించుకోవాల్సిన పరిస్థితులు నేటి యువతరంపై ఆధారపడి ఉందన్నారు.

ఆచార్య సంజీవ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్యలు మాట్లాడుతూ భాష ఒక ప్రాంతం నుండి ఇంకొక ప్రాంతానికి అనుసంధానం చేసే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి హిందీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ రమాదేవి అధ్యక్షత వహించగా డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సదాశివ, డాక్టర్ శేషు, కళాశాలపిఆర్ఓ డాక్టర్ ఆదిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో హిందీ దినోత్సవ వేడుకలు చైర్మన్ కంది గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు బోనగల రమేష్, తోటి ఉపాధ్యాయులతో కేకుకట్ చేసి సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ జాతీయ హిందీ భాష ప్రాము ఖ్యతను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ప్రపంచంలలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ నాల్గవ స్థానంలో నిలిచిందన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం మంది హిందీ అర్థం చేసుకొని మాట్లాడగలుగుతారని విద్యార్థులు అందరూ హిందీ భాషను నేర్చుకోవాలని సూచించారు. హిందీని భారతదేశ అధికారిక భాషలలో ఒకటిగా అంగీకరించిందని, అధికారి కంగా, మొదటి హిందీ దినోత్సవాన్ని సెప్టెంబర్ 14, 1953న జరుపుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండం కర్ణాకర్ రెడ్డి, మడుగుల కర్ణాకర్, ముదురు పద్మ, జక్కుల జగదీశ్వర్, మెరుగు రమేష్,కొండపర్తి కష్ణమోహన్, వల్ల వేణు, గణేష్, పొన్నం రమేష్, కిషన్, రవి, వీరాచారి, వెంకటేష్, సజన, స్వప్న, కవిత, స్రవంతి, రోజా, దివ్య జ్యోతి, సంధ్య పాల్గొన్నారు.

పర్వతగిరి : ప్రతీ ఒక్కరికీ హిందీ భాషా పరిజ్ఞానం ఎంతో అవసరం ఇన్చార్జి హెచ్ఎం విశ్వనాథ్‌శర్మ అన్నారు. ఈ సమావేశంలో హిందీ ఉపాధ్యాయులు సతీష్, ఉపాధ్యాయులు వెంకట్రాం నర్సయ్య, కృష్ణమూర్తి, కుమారస్వామి, విశ్వనాథం, వెంకటేశ్వర్లు, రవీనా, మమత తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం రాష్ట్రీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ తమలోని ప్రతిభ పాటవాలతో సజనాత్మకతను ప్రదర్శించారు. పాటలు, నత్యాలు, నాటకం చేయడమే కాక, హిందీ అక్షరమాలతో వివిధ రకాలైన మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు హిందీ భాషలో ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి హిందీ భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హన్మకొండ : వరంగల్ హంటర్ రోడ్డు లోని ధర్మసాగర్ సాంఘిక సంక్షేమ బాలిక గురుకులంలో గురు వారం హిందీ భాషా దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు డి.శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విద్యార్థినులకు హిందీ భాష ఆవశ్యకతను మరియు వివిధ వృత్తుల్లో రాణించాలన్నా ప్రపంచంలో ఎక్కడైనా ఉపాధి పొందాలన్నా హిందీ భాష ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సందర్భంగా విద్యార్థినిలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయురాలు మాడిశెట్టి సుధ ఆర్. వేంకటేశ్వర్లు, రమాదేవి, ఓడపెల్లి రమేష్, సుమిత, రేఖ, శైలజ, కష్ణ వేణి,తిరుపతి, సందీప్ మరియు పాఠశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండలంలోని సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో హిందీ భాష దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. హిందీ పండిట్ ఎస్‌కే.గౌస్‌పాషా ఆధ్వర్యంలో నిర్వహించి కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బి. రమేష్ మాట్లాడారు. విద్యార్థులు ప్రదర్శించిన హిందీ చార్ట్‌ల వల్ల భాషపై పట్టు సాధించుకునేందుకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శివకుమార్, రాజన్న, నవీన్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో గురువారం రాష్ట్రీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ తమలోని ప్రతిభ పాటవాలతో సజనాత్మకతను ప్రదర్శించారు. పాటలు, నత్యాలు, నాటకం చేయడమే కాక, హిందీ అక్షరమాలతో వివిధ రకాలైన మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు హిందీ భాషలో ఉపన్యాసాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి హిందీ భాషా గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వినూత్నంగా న్యూ శాయంపేటలో బోనాల పండుగ



నవతెలంగాణ- హన్మకొండ

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఊరు ఊరంతా ఒకేరోజు బోనాల పండుగ జరిగే ఒకేఒక ప్రాంతం న్యూ శాయంపేట సహజంగా తెలంగాణ రాష్ట్రంలో శ్రావణమాసంలో పోచమ్మ బోనాల పండుగ బుధవారం, శుక్రవారం లేదా ఆదివారం జరుపుకుంటారు అన్నిగ్రామాల్లో కులాల వారీగా బోనాల పండుగ జరుపుకుంటారు. కానీ హన్మకొండ లోని న్యూ శాయంపేటలో వినూత్నంగా శ్రావణమాసం చివరి గురువారం ఊరుఊరంతా కులమత రహితంగా వాడలన్నీ కదులుతాయి . అదే వరంగల్ నగరంలో న్యూ శాయంపేట పోచమ్మ బోనాల ప్రత్యేకత.

బోనమెత్తిన న్యూ శాయంపేట

శ్రావణ మాసం చివరి గురువారం హనుమకొండ న్యూ శాయంపేటలో పోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ లోని న్యూ శాయంపేట, దర్గా, దీన్ దయాల్ నగర్ జూలైవాడ లోని కొంత భాగం ప్రజలు ఈ పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఇక్కడ దసరా పండుగ పెద్దగా పట్టించుకోరు కానీ పోచమ్మ పండుగ ఊరు ఊరంతా భక్తిశ్రద్ధలతో బోనం ఎత్తుకుని మొక్కులు చెల్లించారు.

కుమ్మరులే పూజారులు...

సహజంగా పోచమ్మ బోనాలలో విశ్వబ్రాహ్మణులు పూజారులుగా వ్యవహరిస్తారు. కానీ న్యూ శాయంపేట పోచమ్మ కనకదుర్గమ్మ దేవాలయాల్లో అనాదిగా (శాలివాహనులు) పూజారులుగా కొనసాగుతున్నారు. పూజా కార్యక్రమాల్లో వీరుదే ప్రధాన పాత్ర పాతకాలంలో దేవత పూనిన మహిళ ఊరు తిరిగే క్రమంలో అన్ని దారుల్లో నాలుగు బాటల దగ్గర తల్లి కాళ్లకు నీరు పోసి గొర్రె పొట్టేల బలిచ్చి ముక్కులు చెల్లించేవారు. కానీ న్యూశాయంపేటలో మాత్రం ఇప్పటికీ ప్రతి కూడలిలో ఇదే తంతు కొనసాగుతుంది.

ఘనంగా నిర్వహించాం : మామిండ్ల రాజు, కార్పొరేటర్



మా డివిజన్లో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించాం ప్రజలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం న్యూ శాయంపేట ప్రాంతంలో అన్నిచోట్ల ఎల్ఈడి లైట్లుఏర్పాటుచేస్తాం. శానిటేషన్ పనులు పూర్తయ్యాయి దేవాలయం దగ్గర భక్తులకు ఇబ్బంది కలగకుండా భారీకేట్లు ఏర్పాటు చేశాం పండగ ఘనంగా పూర్తి అవడానికి సహకరించిన దాస్యం, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు.

వైభవంగా కొనసాగుతున్న కాజీపేట దర్గా ఉత్సవాలు



నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట హజరత్ సయ్యద్ షా బియబాని దర్గా ఉత్సవాలలో రెండోరోజుమొక్కులు చెల్లిం చుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో దర్గా ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. తెల్లవారు జామున జరిగిన సందల్ కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా, యువ పీఠాధిపతిభక్తి యార్‌బియబాని ప్రత్యేక ప్రార్థనలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. రాష్ట్రం నుండేకాకుండా దేశవిదేశాల నుండి భక్తులు అధికసంఖ్యలో వచ్చి బియాబాని దర్గాను దర్శించు కున్నారు. కులమతాలకు అతీతంగా వచ్చిన భక్తులు పూలచాదర్, మిఠాయినీ ఫాతియా ఇచ్చారు. తమ కోరికలు నెరవేరాలని కోరుతూ కొందరు, నెరవేరిన సందర్భంగా మొక్కిన మొక్కులు చెల్లించుకుని భక్తిప్రపత్తులను చాటు కున్నారు. దర్గా ప్రాంతంలలో బియాబాని నామస్మరణతో మార్మోగింది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఖవ్వాలి కార్యక్రమం భక్తులను ఎంతో ఆకట్టుకున్నది. దేశంలోని మత పెద్దలు దర్గాను సందర్శించుకున్నారు.

ఘనంగా పంకా ఊరేగింపు ....

ఘనంగా పంకా ఊరేగింపుబియాబానీ దర్గా ఉత్సవాలను సం దర్భంగా ప్రతిఏటా కాంగ్రెస్ పార్టీ టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలి 63 వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి ఇంటి నుండి పంఖ ను ఊరేగింపుతీశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డీసీసీబి చేర్మన్ జంగా రాఘవరెడ్డి పంకా కార్యక్రమంలో భాగ్య స్వామ్యం పంచుకున్నారు. ముస్లిం సంప్రదాయ బద్ధంగా డప్పు వాయిద్యాలతో పెద్ద జెండాను బాపూజీ నగర్ నుండి దర్గా వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లి బియాబాని సమాధిపై కప్పి తమ మొక్కు చెల్లించుకున్నారు.

భక్తులకు అన్నదానం...

దర్గా ఉత్సవములు లో పాల్గొనే భక్తుల కోసం స్థానిక ప్రజలు కులమతాలకు అతీతంగా మంచినీటి సౌకర్యాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..

పోలీసుల భారీబందోబస్తు...

దర్గా ఉర్సు లో వచ్చే భక్తులకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశామని కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్, సీఐ సర్దా రాజు తెలిపారు. దర్గాలో జేబు దొంగత నాలు జరగకుండా చిల్లర గొడవలు, ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా తగు చర్య లు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

శివనగర్ వార్డులో ఆర్ఐ సమ్మయ్య శభాష్



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థ పరిధిలోని శివ నగర్ వార్డు ఆఫీసులో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న సమయ్య పలువురు ఉన్నత అధికారుల నుండి శభాష్, అనిపించుకున్న సందర్భాలు ఉన్నాయని గతంలో రెండుసార్లు కమిషనర్ ల చేత ఉత్తమ ఉద్యోగి అనే అవార్డులను ప్రశంశలు అందు కున్నారు. ఇది ఇలా ఉంటే అర్ఐ పరిధిలో కొత్త ఇంటి నంబర్ ఇచ్చే విషయంలో ఇంటి స్థలాలకు సంబంధించిన అన్ని పత్రాలు సరైనవిగా ఉంటేనే అతి త్వరగా తమలాగిన్ నుండి తమ ఉన్నత అధికారులకు చెరవేసి అందరిని అబ్బురపరు స్తున్నారు. ఏదైన ఇంటి స్థలాల దస్త్రాల విషయం లో అనుమానం ఉంటే వెంటనే తమ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనిపోయి సరైన పత్రాలు ఉన్నాయని తేలితే వెంటనే ఇంటి నంబర్లు ఇస్తున్నాడని పలువురు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. ఇలాంటి అధికారులు ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నామనే వారు లేక పోలేదు.

తమ విధిని నిస్వార్థంగా నిర్వహిస్తా : సమ్మయ్య, అర్ఐ

బల్దియా పనిచేయబట్టి సుమారు 16 ఏళ్ల అవు తున్నది. 8 నెలల క్రితం శివ నగర్ వార్డుఆఫీసులో ఆర్ఐగా బదిలీ అయ్యాను. ఎలాంటి అవినీతికి ఇక్కడ తావు లేదు. దస్త్రాలు విషయంలో ఏదైనా అనుమా నం ఉంటే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపి సరైనవి అయితే వెంటే తమ లాగిన్ నుండి ఉన్నత అధికారుల లాగిన్ కు పంపిస్తున్నాను. చాలా ఆనందంగా వుంది.

అభివృద్ధిలో రాష్ట్రానికి ఆత్మకూరు ఆదర్శం



నవతెలంగాణ-ఆత్మకూర్

నాడు దేశ సేవ..నేడు సమాజ సేవకు అంకితమైన రాజు
రాష్ట్రస్థాయి అవార్డుతో జాతీయ స్థాయికి పునాదులు
గ్రామపంచాయతీ అభివద్ధికి జిపి కాంప్లెక్స్
గ్రామమంతా సెంట్రల్ లైటింగ్..
ఆత్మకూరుకి అవార్డుల పంట..సర్పంచ్ శ్రమ ఫలితమే

ఆత్మకూర్ గ్రామమే నా కుటుంబం..గ్రామ అభివద్దే నా ధ్యేయమంటూ ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టువదలని విక్రమార్కుడిలా శ్రమించిన సర్పంచ్ పర్వతగిరి రాజు ఫలితమే రాష్ట్ర స్థాయి మొదటి ఉత్తమ అవార్డును అందించింది. ఆత్మకూర్ సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండే గ్రామ అభివద్ధి కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం జిల్లా ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకుంటూ ఆత్మకూర్ గ్రామాన్ని అభివద్ధికి శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయితీలో ఉన్న నిధులతో దాదాపు 30 లక్షలతో గ్రామపంచాయతీ అభివద్ధికి కాంప్లెక్స్ నిర్మించి అభివద్ధికి పునాదులు వేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో డంపింగ్ యార్డ్,స్మశాన వాటిక,తెలంగాణ సాంప్రదాయమైన బతుకమ్మ ఆడుకోవడానికి ఆట స్థలం లేక మహిళలు ఇబ్బంది పడుతుంటే బొంద గడ్డలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని వేలాది ట్రిప్పుల మొరంపోసి మహిళల కోసం బతుకమ్మ గడ్డ ఏర్పాటు చేశారు. గ్రామం నుండి బతుకమ్మ ఆట స్థలం వరకు రోడ్డు, లైటింగ్ ఏర్పాటు చేసి మహిళల ఆదర అభిమానాన్ని చురగున్నారు. ఇప్పలకుంట చెరువు కట్టవద్ద అక్కరకు రాని స్థలాన్ని మట్టి పోసి దాదాపు ఎకరం పైగా స్థలంలో పల్లె ప్రకతి వనాన్ని అందులో సొంత డబ్బులతో గుజరాత్ నుండి పాలరాతి వాటర్ ఫాల్స్ ను తెచ్చి ఏర్పాటు చేసి సుందరవనంగా తీర్చిదిద్దారు. దాతల సహకారంతో ఎకరం స్థలంలో రైతు బజారును ఏర్పాటు చేశారు. గ్రామంలోని చెత్తాచెదారంలో తొలగించేందుకు ప్రభుత్వ ట్రాక్టర్ తో పాటు దాత సహకారంతో మరో ట్రాక్టర్ ను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలనే దఢ సంకల్పంతో గ్రామపంచాయతీ ఆవరణలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి 2 రూపాయలకే వాటర్ క్యాన్ అందిస్తు గ్రామ ప్రజల దాహర్తి తీరుస్తున్నారు. నీళ్ల దొరకక ఇబ్బంది పడుతున్న మహిళల కష్టాలను చూసి మహిళలకు ఇబ్బంది కలగకుండా ఉభయసంధ్యలు నల్లల ద్వారా నీళ్ల అందిస్తూ గ్రామంలోని ప్రతి కుటుంబంలో సభ్యులయ్యారు. వాడవాడలా సైడ్ డ్రైనేజీల నిర్మాణం చేసి వాటిని నిత్యం శుభ్రపరుస్తూ ఆరోగ్యానికి పునాదులు వేశారు. గ్రామంలో అధ్వానం ఉన్న అంతర్గత రోడ్లను జాతీయ ఉపాధి హామీ పథకంలో వచ్చిన నిధులతో సిమెంటు రోడ్లు వేసి ప్రజల కాళ్లకు మట్టి అంటకుండా చేశారు.

కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు ప్రాణాలను అరిచేతిలో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్న సమయంలో కరోనా బారిన పడి ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకొని చెయ్యకుండా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అధికారులను అప్రమత్తం చేసి ప్రవేట్ పాఠశాల యజమాన్యాన్ని ఒప్పించి కరోనా సోకిన బాధితుల కోసం 40 పడకలతొ హెూం క్వారంటన్ ఏర్పాటు చేసి కరోనా సోకిన బాధితులకు సొంత డబ్బులతో పండ్లు,పాలు, నాణ్యమైన భోజనం సర్పంచ్ పర్వతగిరి రాజు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తన స్వహస్తాలతో అందించారు. ఆ క్రమంలో కరోనా బారిన పడి చికిత్స పొందుతూ కూడా సేవ చేసి మండల ప్రజల ఆధార అభిమానాన్ని చురగొన్నాడు. అప్పటి జిల్లా కలెక్టర్ ఎం.హరిత తో పాటు జిల్లా ఉన్నతాధికారులందరూ సర్పంచ్ రాజు పై ప్రశంస జల్లులు కురిపించారు. కేంద్ర ప్రభుత్వం రైతు వేదిక మంజూరు చేస్తే ఆ నిధులు సరిపోకపోవడంతో గ్రామపంచాయతీ నిధులను అందించి రైతులకు అందుబాటులోనే రైతు వేదికను నిర్మించారు. గ్రామంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేయడంతో పాటు రోడ్లకు ఇరువైపులా హరితహారం లో మొక్కలు నాటి సంరక్షించారు. ఇంటింటికి ఇంకుడు గుంతలు తడి-పొడి వేరువేరు చెత్తబుట్టలు అందించి నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపడుతున్నారు. సైడ్ డ్రైనేజీల ద్వారా వచ్చే మురికి నీటి చివరిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి భూగర్భ జలాలు పెంచేందుకు దోహదపడ్డారు. గ్రామంలో బహిరంగ మల మూత్ర విసర్జన చేయకుండా పెనాల్టు వేస్తామని హెచ్చరించి ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణం ఏర్పాటు చేసి ఆదర్శ గ్రామంగా అభివద్ధికి అడుగులు వేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్ల పైన వేయకుండా ఇంటింటికి రెండు ప్లాస్టిక్ డబ్బాలు ఇచ్చి రోడ్లపై వ్యర్థాలు లేని గ్రామంగా అభివద్ధి పరచారు.





నాడు దేశ సేవకుడు..నేడు సమాజ సేవకుడు

ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ పర్వతగిరి రాజు విద్యాభ్యాసం పూర్తి కాగానే దేశం కోసం ఆర్మీలో చేరి 'జమ్మూ కాశ్మీర్లో' విధులు నిర్వహిస్తున్న క్రమంలో తీవ్రవాదుల తూటలు కాలుకు తాకడంతో ఫ్యాక్చర్ ఇంటికి ఇంటికి పంపించారు. అదే క్రమంలో దేశ కోల్పోవడంతో సంకల్పం ప్రజా సేవ చేయాలనే దఢ సంకల్పంతో ఎంపిటిసిగా ప్రస్థానం మొదలుపెట్టి అంకితభావంతో సేవ చేయడంతో ప్రజలందరూ ఆత్మకూర్ జనరల్ స్థానంలో బహుజన బిడ్డ అయిన పర్వతగిరి రాజును అఖండ మెజారిటీతో సర్పంచిగా గెలిపించారు. వారి రుణం తీర్చుకునేందుకు ఎవరికీ ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యునిగా సేవ చేస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి తెల్లవారుజాము నుండే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టేవారు.